
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం జూన్ 28,2024

## రాష్ట్ర పతి నోట ఎమర్జెన్సీ మాట



2




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూన్ 28,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## ఫిరాయింపు పునాధులు

# కే సీ ఆర్ వే..

### ఆయనకు సిగ్గుతో పాటు మతి కూడా తప్పింది



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయబోతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మంచి విజయాలు సాధించానని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు.

**జీవన్‌రెడ్డి సేవలను పార్టీ వినియోగించుకుంటుంది**

"జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్రమంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం.

**ఏపీతో ఎలాంటి సమస్యలూ లేవు.. ఉన్నా పరిష్కరించుకుంటాం..**

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. పభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యంపార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదు. దానికి పునాది వేసింది కేసీఆరే. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్, హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడింది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలో మిగతా 2 పేజీలో

## సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్

# విజయవంతం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

అశ్వాపురం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం భీమునిగుండం కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫేజ్-1 పంప్‌హౌస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ఈనెల 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులను సందర్శించిన సంగతి తెలిసిందే. సీతారామ ప్రాజెక్టు ఫేజ్-1 పంప్‌హౌస్‌కు విద్యుత్తు కనెక్షన్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పంప్‌హౌస్ పూర్తయి మూడేళ్లు అయినా అప్పటివరకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. ఆగస్టు 15లోగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరందించాలన్న లక్ష్యం నేపథ్యంలో పంప్‌హౌస్‌ను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఆనాటి నుంచి అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. మిగతా 2 పేజీలో

# హరీశ్‌రావు ట్రాప్‌లో కేసీఆర్!

**భారాస బతకడంకానీ, కేసీఆర్ నిలదొక్కుకోవడం కానీ జరగదు**

**కేసీఆర్ విధానాన్ని బట్టే రాష్ట్ర రాజకీయాలు**

**ఇప్పుడు మా ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యం**

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

కేసీఆర్... మాజీ మంత్రి హరీశ్‌రావు ట్రాప్‌లో పడ్డారు. అందువల్ల భవిష్యత్తులో భారాస బతకడం, కేసీఆర్ రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టం. కేసీఆర్ లేకుంటే తన సొంతలైన్ తీసుకోవచ్చని హరీశ్ ఎదురుచూస్తున్నారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో 2019లో తెదేపాకు 23 సీట్లు వచ్చినా చంద్రబాబునాయుడు కోర్ రాజకీయాలను వదలకుండా పోరాడారని, అందుకే మళ్లీ గెలిచారని గుర్తుచేశారు. తెలంగాణలో కేసీఆర్ పరిస్థితి అలాలేదని స్పష్టంచేశారు. మన సొంత పగలు తీర్చుకోవడానికి ప్రజలు మనకు అధికారాన్ని ఇవ్వరనే విషయాన్ని జగన్‌మోహన్‌రెడ్డిని చూశాక నేర్చుకోవాలన్నారు. ఆయన గురువారం దిల్లీలోని తన నివాసంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ అనేక విషయాలపై స్పందించారు.

**ప్రభుత్వాన్ని నిలుపుకోవడమే ముఖ్యం**

"ఎమ్మెల్యేలను చేర్చుకోవడం నెగెటివా? పాజిటివా? అన్నది కాదు. ఇప్పుడు ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ప్రభుత్వమే పోతే వాటిపై మాట్లాడుకోవడంలో అర్థం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, జనసేన, భాజపాల పొత్తు కారణంగానే హైదరాబాద్ చుట్టుపక్కల సెటిలర్ల ఓట్లు భాజపాకు వెళ్లాయి. దానివల్లే మల్కాజిగిరి, చేవెళ్లలో ఆ పార్టీకి ప్రయోజనం కలిగింది.

**నా మార్కు పాలనే లక్ష్యం**

శాసనసభ ఎన్నికలు కేసీఆర్‌ని దించాలా? నన్ను గెలిపించాలా? అన్న అంశంపైనే జరిగాయి. పదేళ్లు ఆయనకు వ్యతిరేకంగా కొట్లాడింది నేనే కావడంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా నన్ను ఎంచుకున్నారు. భాజపా నుంచి బండి సంజయ్ ఉంటే నా తర్వాత అవకాశం వచ్చేదేమో. పాలనలో నా మార్కు ముద్ర వేయడమే లక్ష్యం.

**కేసీఆర్ హేతుబద్ధంగా ప్రవర్తిస్తేనే భారాసకు మనుగడ**

చంద్రబాబునాయుడు ముందు జగన్ ఎంత? అయినా, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. వాళ్లు తిట్టే తిట్లు, చేసే కామెంట్లను తట్టుకొని పోరాడారు. కోర్ ఏరియాను వదల్లేదు. ఇక్కడ కేసీఆర్ ఆ పని చేయడంలేదు. హరీశ్‌రావు ఆ పని



కేసీఆర్ పార్టీని నిలబెట్టుకొనే మూడ్‌లో లేరు. ఆయన ఇప్పుడు హరీశ్ ట్రాప్‌లో ఉండటంతో భారాస బతకడంకానీ, కేసీఆర్ రాజకీయంగా నిలదొక్కుకోవడం కానీ జరగదు. ఈరోజు భావోద్వేగాలు కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. అందువల్ల ఆయన హేతుబద్ధంగా ప్రవర్తిస్తేనే భారాస బతుకుతుంది. పార్టీ బతికితే కేసీఆర్ తర్వాత కేటీఆర్, కవిత ఉంటారు. అందుకే భారాస ఫినిష్ కావాలని కోరుకుంటున్న వారిలో మొదటి, చివరి వ్యక్తి హరీశ్‌రావే. ఈటల రాజేందర్, నరేంద్ర, విజయశాంతిలను బయటికి గెంటించింది హరీశే. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభాన్ని సృష్టించి దాన్ని తనకు అనుకూలంగా మలచుకుంటారు. అసెంబ్లీకి కేసీఆర్ రాకపోతే మాట్లాడేది హరీశే. అందుకే అతను వ్యూహాత్మకంగా ప్రవర్తిస్తున్నారు. కేటీఆర్ ఎప్పుడైనా డమ్మీయే. మిగతా 2 పేజీలో

## పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు

# బీ సీ కే పీ సీ సీ!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

తెలంగాణ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. గురువారం రాత్రి దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో సమావేశం జరిగింది. కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికను కేసీ వేణుగోపాల్... ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు శుక్రవారం అందచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరులో లేదంటే జులై మొదటి వారంలో నూతన అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని, ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణ సైతం చేపట్టే అవకాశాలు ఉన్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్ష పదవి కోసం పలువురు ఆశావహులు రెండు, మూడు రోజులుగా దిల్లీలోనే ఉంటూ అధిష్ఠానం పెద్దలను కలుస్తున్నారు. ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గురువారం పార్లమెంట్ హాల్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాస్కీగౌడ్‌లు వేర్వేరుగా కలిసి తమ మనసులోని మాటను ఆమెకు తెలియచేశారు. తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోనూ ఇద్దరు నేతలు విడివిడిగా భేటీ అయ్యారు. సంపత్‌కుమార్, బలరాం నాయక్, సురేశ్ షెట్కర్‌లూ రెండు, మూడు రోజులుగా మల్లికార్జునఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి, దీపా దాస్‌మున్షీలను వేర్వేరుగా కలుస్తున్నారు. "పీసీసీ అధ్యక్షుడి నియామకం, లోక్‌సభ ఎన్నికలపై లోతుగా చర్చించాల్సిన అవసరం, చేరికలపై కేసీ వేణుగోపాల్ నివాసంలో జరిగిన సమావేశంలో చర్చించాం. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై ఆలోచించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని చెప్పా" అని భట్టి విలేకరులతో చెప్పారు.

గురువారం పార్లమెంట్ హాల్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాస్కీగౌడ్‌లు వేర్వేరుగా కలిసి తమ మనసులోని మాటను ఆమెకు తెలియచేశారు. తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోనూ ఇద్దరు నేతలు విడివిడిగా భేటీ అయ్యారు. సంపత్‌కుమార్, బలరాం నాయక్, సురేశ్ షెట్కర్‌లూ రెండు, మూడు రోజులుగా మల్లికార్జునఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి, దీపా దాస్‌మున్షీలను వేర్వేరుగా కలుస్తున్నారు. "పీసీసీ అధ్యక్షుడి నియామకం, లోక్‌సభ ఎన్నికలపై లోతుగా చర్చించాల్సిన అవసరం, చేరికలపై కేసీ వేణుగోపాల్ నివాసంలో జరిగిన సమావేశంలో చర్చించాం. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై ఆలోచించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని చెప్పా" అని భట్టి విలేకరులతో చెప్పారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
ప్రాంతీయం
అక్షర విజేత
శుక్రవారం జూన్ 28,2024

# సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం భీమునిగుండం కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫేజ్–1 పంప్‌హౌస్ ట్రయల్ రన్ విజయవంతమైంది. ఈనెల 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులను సందర్శించిన సంగతి తెలిసిందే. సీతారామ ప్రాజెక్టు ఫేజ్–1 పంప్‌హౌస్‌కు విద్యుత్తు కనెక్షన్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పంప్‌హౌస్ పూర్తయి మూడేళ్లు అయినా అప్పటివరకు విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. ఆగస్టు 15లోగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరందించాలన్న లక్ష్యం నేపథ్యంలో పంప్‌హౌస్‌ను ట్రయల్ రన్‌కు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఆనాటి నుంచి అధికారులు సన్నాహాలు ప్రారంభించారు.

పంప్‌హౌస్ కంట్రోల్ యూనిట్‌లో స్విచ్ ఆన్ చేస్తున్న జలవనరుల శాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి, చిత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

### రైతులతో పూజలు చేయించిన అనంతరం...

పంప్‌హౌస్‌ను మంత్రి తుమ్మల గురువారం ఉదయం సందర్శించారు. ఆయన సమక్షంలో జలవనరులశాఖ అధికారులు ట్రయల్ రన్‌ను నిర్వహించారు. పంప్‌హౌస్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో పూజలు చేయించిన అనంతరం కంట్రోల్ యూనిట్‌లో జలవనరుల శాఖ ముఖ్య సలహాదారు పెంటారెడ్డి స్విచ్ ఆన్ చేసి మొదటి పంప్‌ను ప్రారంభించారు. డెలివరీ సిస్టర్న్‌లో ఆ పంప్ మొదటి విభాగం నుంచి గోదావరి జలాలు ఒక్కసారిగా ముందుకు దూకి సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాల్వలోకి ప్రవహించాయి. తుమ్మల, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత గోదావరి జలాల్లోకి పసుపు, కుంకుమ, పూలు చల్లి పూజలు నిర్వహించారు. ప్రవహిస్తున్న గోదావరి జలాలకు, నేలతల్లికి మంత్రి నమస్కరించారు. కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జలవనరులశాఖ సీఈ ఎ.శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఈలు కె.వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈఈ చెన్నం వెంకటేశ్వరరావు, డీఈలు కె.శ్రీనివాస్, రాంబాబు, ఏఈలు రమేశ్, ప్రవీణ్, రాజీవ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

### మూడు, నాలుగేళ్లలో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు

ఏటా 2 లక్షల ఎకరాలకు సాగు నీరందించేలా సీతారామ ప్రాజెక్టును తొలుత పూర్తిచేయనున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. మూడు, నాలుగేళ్లలో మిగిలిన నిర్మాణ పనులు పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరందించే ఏర్పాటు చేస్తామన్నారు. 'కొన్ని నిధులు సమకూర్చితే ఈ ఏడాదే గోదావరి జలాలను ఖమ్మం భూభాగంలోకి తీసుకుపోగలమని.. భద్రాచలం వచ్చినప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాం. ఆయన పెద్దమనసుతో స్పందించి నిధులు విడుదల చేశారు. వాటితో విద్యుత్తు, మరికొన్ని పెండింగ్ పనులు పూర్తిచేశాం' అని మంత్రి తెలిపారు.

# ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదు: సీఎం రేవంత్‌రెడ్డి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయబోతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ట =వ౨౨౨%) తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మంచి విజయాలు సాధించానని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు.

### జీవన్‌రెడ్డి సేవలను పార్టీ వినియోగించుకుంటుంది

"జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్రమంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం. 'జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్రమంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం.

### ఏపీతో ఎలాంటి సమస్యలూ లేవు.. ఉన్నా పరిష్కరించుకుంటాం..

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం

### ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదు. దానికి పునాది వేసింది కేసీఆరే. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్, హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడింది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలేశాయి. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం. ఇప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాస ఓటింగ్ 16 శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోటగా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటి?

ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం. అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదు. దానికి పునాది వేసింది కేసీఆరే. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్, హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడింది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలేశాయి. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్ర్యం. ఇప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాస ఓటింగ్ 16 శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోటగా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటి?

ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం. అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

దేశంలో అత్యవసర పరిస్థితి విధించటం రాజ్యాంగంపై జరిగిన ప్రత్యక్ష దాడికి సంబంధించిన అతిపెద్ద చీకటి అధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత తొలిసారి పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ప్రభుత్వ ప్రాథమ్యాలను వివరించారు. తమ ప్రభుత్వ విధానాలను విశ్వసించి...ప్రజలు మూడోసారి అధికారం కట్టబెట్టినట్లు చెప్పారు. త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించనుందని...రాష్ట్రపతి ద్రౌపదీముర్ము వెల్లడించారు.

# పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. గురువారం రాత్రి దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో సమావేశం జరిగింది. కేసీ వేణుగోపాల్, పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికను కేసీ వేణుగోపాల్... ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు శుక్రవారం అందచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరులో లేదంటే జులై మొదటి వారంలో నూతన అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని, ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణ సైతం చేపట్టే అవకాశాలు ఉన్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్ష పదవి కోసం పలువురు ఆశావహులు రెండు, మూడు రోజులుగా దిల్లీలోనే ఉంటూ అధిష్ఠానం పెద్దలను కలుస్తున్నారు. ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గురువారం పార్లమెంట్ హాల్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్‌లు వేర్వేరుగా కలిసి తమ మనసులోని మాటను ఆమెకు తెలియచేశారు. తర్వాత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోనూ ఇద్దరు నేతలు విడివిడిగా భేటీ అయ్యారు. సంపత్‌కుమార్, బలరాం నాయక్, సురేశ్ షెట్కర్‌లూ రెండు, మూడు రోజులుగా మల్లికార్జునఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి, దీపా దాస్‌మున్షీలను వేర్వేరుగా కలుస్తున్నారు. "పీసీసీ అధ్యక్షుడి నియామకం, లోక్‌సభ ఎన్నికలపై లోతుగా చర్చించాల్సిన అవసరం, చేరికలపై కేసీ వేణుగోపాల్ నివాసంలో జరిగిన సమావేశంలో చర్చించాం. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై ఆలోచించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని చెప్పా" అని భట్టి విలేకరులతో చెప్పారు.

# హరీశ్‌రావు ట్రాప్‌లో కేసీఆర్!

### ప్రభుత్వాన్ని నిలుపుకోవడమే ముఖ్యం



"ఎమ్మెల్యేలను చేర్చుకోవడం నెగెటివా? పాజిటివా? అన్నది కాదు. ఇప్పుడు ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ప్రభుత్వమే పోతే వాటిపై మాట్లాడుకోవడంలో అర్థం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, జనసేన, భాజపాల పొత్తు కారణంగానే హైదరాబాద్ చుట్టుపక్కల సెటిలర్ల ఓట్లు భాజపాకు వెళ్లాయి. దానివల్లే మల్కాజిగిరి, చేవెళ్లలో ఆ పార్టీకి ప్రయోజనం కలిగింది.

### నా మార్కు పాలనే లక్ష్యం

శాసనసభ ఎన్నికలు కేసీఆర్‌ని దించాలా? నన్ను గెలిపించాలా? అన్న అంశంపైనే జరిగాయి. పదేళ్లు ఆయనకు వ్యతిరేకంగా కొట్లాడింది నేనే కావడంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా నన్ను ఎంచుకున్నారు. భాజపా నుంచి బండి సంజయ్ ఉంటే నా తర్వాత అవకాశం వచ్చేదేమో. పాలనలో నా మార్కు ముద్ర వేయడమే లక్ష్యం.

### కేసీఆర్ హేతుబద్ధంగా ప్రవర్తిస్తేనే భారాసకు మనుగడ

చంద్రబాబునాయుడు ముందు జగన్ ఎంత? అయినా, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. వాళ్లు తిట్టే తిట్లు, చేసే కామెంట్లను తట్టుకొని పోరాడారు. కోర్ ఏరియాను వదల్లేదు. ఇక్కడ కేసీఆర్ ఆ పని చేయడంలేదు. హరీశ్‌రావు ఆ పని చేయించడం లేదు. కేసీఆర్ పార్టీని నిలబెట్టుకొనే మూడ్‌లో లేరు. ఆయన ఇప్పుడు హరీశ్ ట్రాప్‌లో ఉండటంతో భారాస బతకడంకానీ, కేసీఆర్ రాజకీయంగా నిలదొక్కుకోవడం కానీ జరగదు. ఈరోజు భావోద్వేగాలు కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. అందువల్ల ఆయన హేతుబద్ధంగా ప్రవర్తిస్తేనే భారాస బతుకుతుంది. పార్టీ బతికితే కేసీఆర్ తర్వాత కేటీఆర్, కవిత ఉంటారు. అందుకే భారాస ఫినిష్ కావాలని కోరుకుంటున్న వారిలో మొదటి, చివరి వ్యక్తి హరీశ్‌రావే. ఈటల రాజేందర్, నరేంద్ర, విజయశాంతిలను బయటికి గెంటించింది హరీశే. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభాన్ని సృష్టించి దాన్ని తనకు అనుకూలంగా మలచుకుంటారు. అసెంబ్లీకి కేసీఆర్ రాకపోతే మాట్లాడేది హరీశే. అందుకే అతను వ్యూహాత్మకంగా ప్రవర్తిస్తున్నారు. కేటీఆర్ ఎప్పుడైనా డమ్మీయే.

### మా ప్రధాన ప్రత్యర్థి ఎవరంటే...

భారాస నేతలు తమ ఓట్లు తామే వేసుకొని ఉంటే మేం 12 సీట్లు గెలిచేవాళ్లం. కాంగ్రెస్‌నుఓడించడానికి డబ్బులు పంచి మరీ భాజపాకు ఓట్లేయించారు. భారాస డిపాజిట్లు తెచ్చుకున్న సీట్లలో కాంగ్రెస్ గెలిచింది. ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోయిన చోట్ల భాజపా గెలిచింది. రాష్ట్రంలో భాజపాకు పార్టీ నిర్మాణం లేదు. కేసీఆర్ భారాసను విలీనం చేస్తే తప్ప ఆ పార్టీకి బలం ఉండదు. స్థానిక సంస్థల్లో భాజపా పరిస్థితి తెలుస్తుంది. మా ప్రధాన ప్రత్యర్థిగా ఎవరుంటారనేది భాజపా, కేసీఆర్‌ల పనితీరుపై ఆధారపడి ఉంటుంది. కేసీఆర్ విధానాన్ని బట్టే రాష్ట్ర రాజకీయాలు ఉంటాయి.

అక్షర విజేత NEWS

విజేత

శుక్రవారం జూన్ 28,2024



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



అక్షర విజేత మందమర్రి
ఇటీవలే నీట్ పేపర్ లీక్ అవ్వడానికి నిరసనగా.తెలంగాణ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశి క్రిష్ణ,తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతార్ మంతర్ వద్ద తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులు మరియు సంబంధిత పౌరులు, మన విద్యావ్యవస్థ సమస్యను పరిష్కరించడానికి సమావేశం అయ్యామని అన్నారు. ఇటీవలి నిట్ పేపర్ లీక్ పరీక్షా విధానాలలో ఉన్న దుర్బలత్వాలను పూర్తిగా గుర్తు చేస్తుంది. ఈ సంఘటన పరీక్షకు సిద్ధమయ్యేందుకు కష్టపడి చదివిన విద్యార్థులను తీవ్ర ఆందోళనకు, అనిశ్చితికి గురి చేసిందనీ. నిర్లక్ష్యంతో వారి ఉజ్వల భవిష్యత్తు ప్రమాదంలో పడటం ఆమోదయోగ్యం కాదు పరీక్ష నిర్వహణకు అప్పగించిన వారి బాధ్యతారాహిత్యంగ వ్యవహరించారని. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ ఈ సంఘటన వల్ల నష్టపోయిన విద్యార్థులకు సంఘీభావం తెలుపుతు పరీక్షా ప్రక్రియను నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన వల్ల నష్టపోయిన విద్యార్థులకు సానుభూతి తెలుపుతూ పరీక్షల ప్రక్రియను నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్షను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత మరిపెడ:-
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడలో అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఏ.కవిత ఒక ప్రకటనలో తెలిపారు.
ఖాళీల వివరాలు: తెలుగు-1, ఇంగ్లీషు-1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం-2, కంప్యూటర్ సైన్స్ %డ%అప్లికేషన్-1.
పై సబ్జెక్టులలో సంబంధిత పేజీలో 55%, ఓసి, బీసీలకు మరియు 50% ఎస్సీ ఎస్టీలకు మార్కులు కలిగి ఉండాలి. సీనియర్లకు ప్రాధాన్యత ఎమ్మెస్సీ పీజీ బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ:02.07.2024 మంగళవారం సాయంత్రం 4:30 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని కోరారు.మరియు తేదీ:03.07.2024 బుధవారం నాడు ఉదయం 10:30 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను అందజేసిన ఎస్సై



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితుల ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితులకు గురువారం 10 సెల్ ఫోన్ లను పోలీసులు అందిచారు. నగరంలోని మూడవ టౌన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని గుర్తించినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ లను గుర్తించుటలో ప్రతిభ కనబర్చిన డబ్ల్యుపీసీ సుమలత ను టౌన్ సిఐ అభినందించారు.

## రైతు ఖాతాదారులను బ్రోకర్ల అధిక వడ్డీ దోపిడీ నుండి అరికట్టాలి



అక్షర విజేత గద్వాల్ జూన్ 27/ మాచర్ల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్ వినతి పత్రం అందచేసిన .....ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ .. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యర్సందొడ్డి జయరాజు మాచర్ల యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో బ్రోకర్లు ప్రమేయం ఉన్నదని వారీ ద్వార రైతులు అధిక వడ్డీకి గురై నష్ట పోతున్నారని బ్యాంకు మేనేజర్ గారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ వినతి పత్రం అందజేశారు బ్యాంక్ ఖాతాదారులను (పేద రైతులను) క్రాప్ లోన్ రెన్యువల్ చేసే సమయంలో అమాయక రైతులను అధిక వడ్డీలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారు, మాచర్ల బ్యాంకు నందు బ్రోకర్లు డబ్బాలలో కూర్చుంటూ రైతుల క్రాప్ లోన్లు రేనివల్ డేటు ముందుగానే సమాచారం మీ బ్యాంకు నుండి తెలుసుకొని రైతులకు ఫోన్ చేస్తూ మీ రేనీవల్ డేట్ వచ్చిందని రైతులకు ఫోన్ చేస్తూ వారిని మోసగించి పిలిపించుకొని లోను తీసుకున్న అమాయక రైతులతో రెండు రూపాయల వడ్డీ తీసుకొని నాలుగు రోజుల్లో అయిపోయే క్రాప్ లోనుకు నెల వడ్డీ వసూలు చేస్తూ రైతులను దోపిడి చేస్తున్నారు ఇలా బ్యాంకు అధికారులతో లోపాయి కారి ఒప్పందంతో ఈ వ్యవహారాలన్నీ నడుపుతున్నారు రైతు అమాయక రైతులను మోసం చేస్తూ వారు అధిక మొత్తంలో సంపాదిస్తున్నారు బ్యాంకులో ఇవ్వాల్సిన క్రాప్ లోను దరఖాస్తు ఫారములను బాంక్ ముందు ఆన్లైన్ సెంటర్లలో పెడుతూ బయట డబ్బులు పెట్టి రైతులపై భారం వేస్తున్నారు, రైతులకు క్రాప్ లోన్ ఇచ్చే విషయంలో బ్రోకర్ల ప్రమేయం 100% ఉన్నది కాబట్టి బ్రోకర్ల ప్రమేయం లేకుండా పారదర్శకంగా రైతులకే నేరుగా లోన్లు మంజూరు చేస్తూ రేనివల్ చేయాలని బ్యాంకు ఖాతాదారులు బ్యాంకులో తన బ్యాంకు స్టేట్మెంట్ ఇచ్చే విషయంలో ఇబ్బందులు పడుతున్నారు, అదేవిధంగా ఏటీఎం మిషన్ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి, అదేవిధంగా బ్యాంకు లోపటికి ఉన్నందున ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి మాచర్ల మెయిన్ రోడ్ యందు బ్యాంకుని ఏర్పాటు చేయగలరు , , బ్యాంక్ నందు ఉన్న ఆన్లైన్ సెంటర్లో ప్రజల్ని అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారు , ఇన్సూరెన్స్ బ్యాంక్ కాదా అకౌంట్లో కట్ అయిన తర్వాత వాళ్లకి రావాల్సిన క్లైమ్ ప్రీమియం ఏదైతే ఉందో అది సక్రమంగా ప్రజలకి అందించడం లేదు , ఇప్పటినుండి బ్యాంకుకు సంబంధించిన దరఖాస్తు ఫారములు వోచర్ ఫారములు దయచేసి బయటికి ఇవ్వకుండా డైరెక్ట్ నేరుగా బ్యాంక్ అధికారులతోటే ఖాతాదారులకు ఇవ్వాలి , బ్రోకర్లని బ్యాంకు దగ్గరికి కానీ బ్యాంక్ చుట్టూ కానీ రానీయకుండా చర్యలు తీసుకోవాలి, రైతు ఖాతాదారులకు అవేర్న స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన చెయాలి అనీ విజ్ఞప్తి చేసారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జయరాజు తదితరులు

## వికారాబాద్ జిల్లా అభివృద్ధికై కృషి చేస్తా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్, చేవెళ్ల నియోజకవర్గాలోని మోమిన్ పేట్, నవాబ్ పేట్ మండల కేంద్రాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ జరుగుతుందని, అదేవిధంగా తాము చెప్పినట్టు ఆరు గ్యారెంటీ పథకాలు అందరికి అందించే బాధ్యత తమదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ జిల్లాలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకై ప్రైవేటు కంపెనీలను తీసుకురావడం, టెక్స్టైల్స్ పార్కులు తీసుకురావడ%శీ%, అనంతగిరి కొండలను టూరిజంగా చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
అదనపు తరగతుల నిర్మాణానికి సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన చేశారు.గురువారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మించబోయే అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులు చదువుపై శ్రేద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు.

## సమీకృత భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ విఠల్



అక్షర విజేత నస్రుల్లాబాద్
కామారెడ్డి జిల్లా నస్రుల్లాబా బీద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న, మండల, సమీకృత, భావన, నిర్మాణ పనులను, ఎంపీపీ పాల్త్య విఠల్, పరిశీలించారు, అనంతరం, అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ భవనాన్ని తొందర్లో, పనులు పూర్తి చేసి, త్వరలో, సంబంధిత అధికారులకు, ఈ భవనంలో, అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని, ఎంపీపీ పాల్త్య విఠల్,తెలిపారు,తొందరలో ఈ భవన పనులను పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని , స్థానిక కాంట్రాక్టర్లకు,సూచించారు, ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీ ఓ రాము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘ నాయకుల సస్పెన్షన్ ను ఎత్తి వేయాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సస్పెండ్ చేసిన విద్యార్థి సంఘ నాయకుల సస్పెన్షన్ ను ఎత్తి వేయాలని ఎస్ఎఫ్ఐ కొమురం భీం జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ డిమాండ్ చేశారు.గురువారం కాగజ్ నగర్ పట్టణంలో హెచ్సియు వైస్ ఛాన్సర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరంవారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న నాయకులను సస్పెండ్ చేయడం దుర్మార్గమని, వెంటనే సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# ఫర్టిలైజర్ షాపు అకస్మతిగా తనిఖీ.

**ఈ పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు.**

**వ్యవసాయ సహాయ సంచాలకురాలు విజయలక్ష్మి.**



అక్షర విజేత. రామయంపేట

మెదక్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల గురువారం రామయంపేటలోని పలు ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణతో కలిపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని మరియు ఈ పాస్ మిషన్ల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలను జరపాలని అందరూ డీలర్లు తప్పనిసరిగా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి రిపోర్టులను అందజేయాలని స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని డీలర్లను ఆదేశించారు ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ వివరాలు సేకరించి ఈపాస్ మిషన్లో నమోదు చేయాలని, రైతులు కూడా తప్పనిసరిగా ఎరువులు కొనేటప్పుడు తమ ఆధార్ వివరాలను షాపు యజమానులకు అందజేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ మాట్లాడుతూమండల వ్యాప్తంగా యూరియా 444 మెట్రిక్ టన్నులు,డిఏపి 40 మెట్రిక్ టన్నులు 399 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు, 38 మెట్లు టన్నుల పొటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నవని తెలిపారు.

# గ్రామీణ వైద్యుల పై దాడులు అన్యాయం



అక్షర విజేత ఎర్రుపాలెం:

జిల్లాలో గ్రామీణ వైద్యులపై (ఎన్ ఎం సి, ఐ ఎం ఏ) దాడులు చేయటం అన్యాయమని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖండించింది. గురువారం మండలం పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో మండల అధ్యక్షులు కె పుల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల మండల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులైన ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి కొండలరావు, ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసరావు విచ్చేసినారు. ముందుగా బి కొండలరావు మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు గ్రామీణ వైద్యులపై (ఎన్ఎంసి, ఐఎంఏ)వారు దాడులు చేయటం వారి జీవన భృతి పై దాడిగా అభివర్ణించారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎలాంటి సౌకర్యాలు లేని మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించడం తగునా అని ఆవేదన చెందారు. అనంతరం బి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి వైద్య సేవలు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటూ బతుకీడిస్తున్న ఆర్ఎంపీలపై దాడులు చేయటం అన్యాయమన్నారు. ఉన్న ఫలానా ఉన్నట్టు రోజురోజుకు దాడులు చేస్తే మా బ్రతుకులు అగమ్య గోచరమేనని ఆవేదన చెందారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో కొందరికి శిక్షణ తరగతులు నిర్వహించారని కొందరికి ఇవ్వకుండా అసంపూర్తిగానే మిగిల్చారని తదుపరి వచ్చిన ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయకపోవడం విచారకర మన్నారు.ఈ వైద్యంలో 30,40 సంవత్సరాల నుంచి ఇదే వృత్తుల కొనసాగుతున్నమని ఈ నిబంధనలతో ఎటు పోలేని పరిస్థితులు మా జీవితాలు కొట్టుమిట్టాడుతున్నాయని మమ్మల్ని ఇబ్బంది పెట్టి మా పొట్ట కొట్టటం ధర్మమా అని విచారణ వ్యక్తం చేశారు ప్రభుత్వాలు తగు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆ విధంగా మమ్ములను ఆదుకోవాలని కోరారు.గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయరాదని సంఘ సభ్యులుకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ వి రామారావు,మండల అధ్యక్షులు కే పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ భాస్కరరావు, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్ కె ముజీ మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు



# ధన్ పాల్ లక్ష్మీ భాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ధన్ పాల్ లక్ష్మీ భాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాల, దుబ్బ హై స్కూల్ లలో ధన్ పాల్ లక్ష్మీ భాయ్ విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ఒకటో తరగతి నుండి ఐదో తరగతి తదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలకు తన ట్రస్ట్ ధ్వరా ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత 20 ఏళ్లుగా తన ట్రస్ట్ అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అర్బన్ లో నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే తన లక్ష్యం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూల్స్ తో పోటీ పడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖిరాలు సాధించిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ, సత్య నాదెండ్ల, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇలా ఎందరో ఉన్నత శిఖిరాలు సాధించిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొవలని చూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను ఆవరోదించాలని, విద్య ఒక్కటే మనిషి తలరాతను మారుస్తుందని చిన్నప్పటినుండే ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకొని గొప్ప స్థాయికి వెళ్లి కన్న తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. విద్యరంగా సమస్యలను తప్పకుండ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇస్తూ తన ట్రస్ట్ ధ్వరా దుబ్బ హై స్కూల్ లో విద్యార్థులకు బెంచీలు, ఫార్నిచర్ చేపించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, ఎంఈఓ రామారావు, కార్పొరేటర్ బంటు వైష్ణవి, రాము, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రాంచందర్ గైక్వాడ్, హై స్కూల్ హెచ్ఎం వసుదేవరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కన్వీనర్ శ్వీణ రాణి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, టిపిటిఎఫ్ ప్రెసిడెంట్ సురేష్, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు డివిజన్ నాయకులు స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు, దుబ్బ ప్రభుత్వ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, స్థానిక కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక, ఎర్రం సుధీర్, మాయవార్ రాజు, మాజీ కార్పొరేటర్ మాయవారి సాయిరాం, బిజెపి సీనియర్ నాయకులు బద్దంకిషన్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంల తాండూర్ నర్సింగ్ హోమ్ హాస్పటల్లో






అక్షర విజేత, తాండూరు

నేడు –చిత s%"స్లే%షన్ మన తాండూరు. పట్టణంల%ో" %శు క్రవారం –దయం 10 గంటs%" తాం%డూర్ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ప్రత్యేకించి క్షలాది మంది సంతానం ల%ో" %వారి%" తల్లి తం(%డు గా మార్చిన పట్టణంల' తాండూర్ నర్సింగ్ హెూమ్ హాస్పటల్ లో డాక్టర్, హుస్నా మొహమ్మదగంటs%" జ%రగబోతోంది

తాం%డూర్ నర్సింగ్ హెూమ్ రోడ్, క్లాసిక్ ట్రెడార్స్ వెనుక.

ఫోన్ నెంబర్ 9 7 0 4 7 3 6 5 3 6

# నవోదయ ప్రిన్సిపల్ కు పదోన్నతి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ జవాహర్ నవోదయలో ప్రిన్సిపల్ గావిధులు నిర్వహిస్తున్న బి. చక్రపాణి పదోన్నతి పొందారు. పుణెలోని నవోదయ రీజినల్కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పదోన్నతి లభించింది. మార్చిలో రాతపరీక్ష, మే నెలలోమౌఖిక పరీక్ష నిర్వహించగా మొత్తం 10మందిని ఎంపికయ్యారు. దక్షిణ భారత్ నుండి ఈయన ఒక్కరే ఎంపికయ్యారు. ఈనెల 28న పుణెలో బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు.

# గ్రామ సభలో వచ్చిన అంశాలపై వెంటనే స్పందించిన ఎంపీడీవో ఉమాదేవి



అక్షర విజేత పటాన్చెరు

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభలో.పంచాయతీ ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్న ఎంపీడీవో ఉమాదేవి దృష్టికి గ్రామంలోని వీరభద్ర నగర్ కాలనీలో పలు సమస్యలను గ్రామస్తులు తెలుపగా గురువారం రోజున వీరభద్ర నగర్ కాలనీనీ సందర్శించి పరిశుభ్రతపై మరియు పలు ఇళ్లల్లో ఉంటున్న ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ గ్రామ సభలో ఇతర రాష్ట్రాల వారివల్ల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని,వారిపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరగా ఈ రోజు కాలనీ నీ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పోలీసు వారితో సందర్శించామని ,ఇక్కడ స్థానికుల ఇళ్లల్లో నివాసము ఉంటున్న వారి వివరాలను తెలుసుకొని వారికి సంబంధించిన గుర్తింపు కార్డులను తమ వద్ద ఉంచుకోవాలని వారి నుంచి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇల్లు అద్దెకు ఇచ్చిన వారి పూర్తి బాధ్యత వారి ఇంటి యజమానిపై మరియు కాంట్రాక్టర్ల పై ఉంటుందని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వారికోసం గ్రామపంచాయతీ సిబ్బంది కైనా పోలీసువారి కైనా తెల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎ ఎస్ ఐ డి.ఎస్ రాజు, ఎంపిటిసి నాగేందర్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురభి కుమార్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం!!
## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని అన్నారు. అనంతరం ఎంపీటీసీల పదవి కాలం ముగుస్తుండడంతో వారిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం చర్చించినట్లు, మరియు అదేవిధంగా అని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఓమ్ని వ్యాన్ నడిపి మార్గమధ్యలో రైతుల యోగక్షేమలు తెలుసుకున్నమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రం చుట్టూ ఓమ్ని వ్యాన్ నడిపి, మార్గమధ్యలో కలిసిన రైతుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత ప్రమాదవశత్తు కెసిఆర్ ఎడమ కాలు తొంటి విరగడం జరిగింది. ఆస్పత్రిలో కాలుకు ఆపరేషన్ చేయించుకున్న అనంతరం డాక్టర్ల సూచన మేరకు ఆరు నెలలుగా కర్ర సహాయంతో నడిచారు. ఈరోజు డాక్టర్ల సూచనల ప్రకారం మ్యానువల్ గా తమ వ్యవసాయ క్షేత్రం చుట్టూ కారు నడిపారు. తమ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న పాండురంగ డ్యామ్ దగ్గరికి వెళ్లి నీటిమట్టం గమనించారు. మార్గమధ్యలో చుట్టుపక్కల ఉన్న రైతులతో ఆప్యాయంగా మాట్లాడి భూగర్భ జలాల నీటి ఎద్దడి గురించి మరియు పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫామ్ హౌస్ కు విచ్చేసిన కార్యకర్తలతో నాయకులతో ప్రేమగా మాట్లాడి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. అధికారంలో లేమని అధైర్యపడవద్దని నాయకులకు కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బట్టు అంజిరెడ్డి,జంగిర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రక్తహీనతను సమూలంగా తగ్గించాలి

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రక్త హీనతను సమూలంగా తగ్గించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. గురువారం ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను వేసి, వారిలో ఉన్న రక్తహీనతను సమూలంగా తగ్గించే దిశగా ముందుకు వెళ్లాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు రిక్షా కాలనీలోని కేజీ విబి బాలికల పాఠశాలలోని విద్యార్థులకు ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను వేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను వేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేసిన సర్వేలో జిల్లాలో 75 శాతం మంది పిల్లలలో రక్తహీనత సమస్య ఉందని తెలిసింది. కాబట్టి పిల్లలకు ప్రతి గురువారం ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను తప్పకుండా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జివరాజ్, డిఐఒ బుచ్చిబాబు, మెడికల్ అధికారులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ సృజన, జి సి డి ఓ శ్రీదేవి, స్కూల్ ప్రిన్సిపల్ స్వరూప, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం- డీజేఎఫ్



అక్షర విజేత ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొమరం భీమ్ అసిఫాబాద్ బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు డీజే ఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.అనంతరం కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రేకి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీం జిల్లా డీజే ఎఫ్ అధ్యక్షుడు ఎండి మెహబూబ్ అలీ మరియు ప్రధాన కార్యదర్శి సోగాల గౌతం మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డ్స్ లతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని, జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని నిరసిస్తూ డీజేఎఫ్ ఆధ్వర్యంలో కొముర౦ భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటపలుకుల వెంకట్, డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య మహర్షి, కొమురం భీం జిల్లా గౌరవాధ్యక్షుడు అజ్మీరా శ్యాం నాయక్, కొమరంభీం జిల్లా కోశాధికారి ముక్క సంపత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ఏడిజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య, కొమరంభీం జిల్లా ఉపాధ్యక్షుడు దాగం బుచ్చయ్య,పందిర్ల మధునయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధర్ల సాయిబాబా,ప్రచార కార్యదర్శి తోడే హరీష్ రెడ్డి, రంక రాందాస్ కార్యవర్గ సభ్యులు నరేష్, అజయ్, వంశీ, మోసిన్ ఆత్కూర్ రెహమాను తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం డాక్టర్ బి అనురాధ ఐపిఎస్

అక్షర విజేత సిద్దిపేట



లోక్ సభ మరియు ఎమ్మెల్సీ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీ గా నిర్వహించినందుకు పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేశారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి.మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి.విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దుపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న దొంగతనాల కేసులను టెక్నాలజీ మరియు అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్/ నాన్ గ్రేవ్ కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ చేసి ఫైనల్ చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై ఎలాంటి జాప్యం లేకుండా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్ దరఖాస్తులను వెంటనే విచారణ జరిపి డిస్పోజల్ చేయాలని సూచించారు.ప్రజలకు సత్వరం న్యాయం చేయడానికి అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉండాలని సూచించారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ .ఎన్ బి డబ్ల్యూ ఎస్.ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.పెండింగ్ ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు బక్రీద్ పండుగ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.గంజాయి ఇతర డ్రగ్స్ కేసులలో ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి ఎక్కడ నుండి వస్తుంది దాని మూలాలు కనుక్కోవాలని సూచించారు.గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు గంజాయి మరియు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.తరచూ దొంగతనాలకు పాల్పడే అలవాటు పడ్డ నేరస్తులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయాలని సూచించారు.డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.పెండింగు ఉన్న ఓరల్ (ఓ ఈ ఎస్) ఎంక్వయిరీలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

కేసుల్లో శిక్షల శాతం పెంచాలి.డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టాలి ఎలాంటి జాప్యం చేయకూడదు.ప్రతి పిటిషన్ ఎంట్రీ చేయాలి తప్పకుండా రిసిప్ట్ ఇవ్వాలి బాధితులకు, ప్రతి పిటిషన్ ఎస్ఐ గారి దృష్టిలో ఉండాలి.వర్టికల్ వారీగా బెస్ట్ రాష్ట్రస్థాయిలో బెస్ట్ పర్ఫామెన్స్ వచ్చినందుకు పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ అధికారులు సిబ్బంది నీతి నిజాయితీగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలి.నేరాలు జరగకుండా ప్రో యాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలి.అధికారులు సిబ్బంది టీమ్ వర్క్ తో ముందుకు వెళ్లాలి.ప్రతి అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలి.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, శ్రీనివాస్, రవీందర్, సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఇన్స్పెక్టర్లు/ సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వాహనాలు యొక్క కండిషన్ గురించి కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో తనిఖీలు

అక్షర విజేత సిద్దిపేట




పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ అధికారుల పోలీస్ వాహనాలను కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో పోలీస్ యంటిఓ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఆర్ హెడ్ క్వార్టర్. మెకానిక్ సహాయంతో ప్రభుత్వ వాహనాలు బొల్లారో, ఇన్నోవా, ఇన్నోవా క్రిష్ట వాహనాల యొక్క కండిషన్ గురించి తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ ప్రతిరోజు వాహనం యొక్క కండిషన్ గురించి తెలుసుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు, మరియు వాటర్, ఆయిల్ బ్యాటరీ యొక్క కండిషన్ గమనించాలని తెలిపారు. డ్రైవర్స్ కు వాహనం యొక్క మేకనిజమ్ తెలసివుండలి, డైలీ చాట్ మెంటెనెన్స్ చేయలి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలి, డైవర్స్ డ్రైవింగ్ రష్ గా చేయకూడదు, డ్రైవింగ్ వలన ఎదుటివారికి ఇబ్బంది కలుగకుండా డ్రైవింగ్ చేయాలి, ఎక్కడ పడితే అక్కడ పోలీస్ సైరన్ మరియు హారన్ వేయవద్దు, ప్రతి రోజు మీరు నడిపే వాహనాలను గమనించాలి, వాహనం లో ఎదైనా డిఫల్ట్ వుంటే వెంటనే మీ యొక్క అధికారులకు తెలిపి వెంటనే సరిచేసుకోవాలి, కారణం లేని మరణం అంటే ఒక ఆక్సిడెంట్ మాత్రమే, మీ యొక్క కుటుంబలు మీపై అదారపడి వున్నాయి దానిని దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు, నక్షత్ర అకారములో టైర్లు మార్పు చేస్తూ వుండాలి అని తెలిపారు, వాహనాలుకు అమర్చిన రాపిడ్ కాప్ ఆత్యాదునిక టెక్నాలజీ గురించి ఏ విధముగా పనిచేస్తుంది అడిగి తెలుసుకున్నారు, మనం చేస్తున్న పనికి విలువ పెంచాలని తెలిపారు, ఎదైనా వాహనముకు సైడు ఇచ్చే టప్పుడు తీసుకొనేటప్పుడు తప్పనిసరిగా సైడ్ ఇండికేటర్ వేయవలెను, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాలి, నిర్లక్ష్యం పనికి రాదు, జాగ్రత్తగా వాహనాలు నడుపవలేను, రాత్రులందు లైట్స్ డిమ్ డిప్పర్ తప్పని సరిగా కొట్టవలేను, కొట్టనియెడల ఎదురుగావచ్చే వాహనముకు రోడ్డు కనిపించక ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుంది, మలుపు తిరుగునపుడు అగిచూచి నిదానంగా తిరగవలెను లేనిచో ప్రమాదములు జరిగే అవకాశం ఉంది, ముందు పోతున్న వాహనముకు పోటి పడి మీ వాహనము వేగాన్ని పెంచి ఓవర్ టేక్ చేసి ప్రమాదానికి గురికావద్దు, పరిసరాలకు అనుగుణంగా వాహన వేగాన్ని తగ్గిస్తూ నడపవలెను,శిక్షణ ద్వారానే వృత్తి నైపుణ్యాన్ని సాధించగమని తెలిపినారు. విది నిర్వహణలో ఉన్నపుడు పోలీస్ ఇమేజ్ ని పెంచేలా అందరి మన్ననలు అందుకోవాలని అన్నారు, సమయపాలన పాటించాలని అన్నారు.ఎలాంటి డ్యూటీ అయినా బాధ్యతగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ పట్టణంలో శ్రీ షిరిడీ సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవి దేవాలయ 18వ అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆయన చెప్పారు. భక్తి శ్రద్ధలతో భగవంతుణ్ణి ప్రార్ధించి , కార్యాలని ప్రారంభిస్తే తప్పక విజయం సాధిస్తామని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ , మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ , ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు ,స్థానిక నాయకులు , దేవరకొండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి అనుమతులు లేకుండానే ఫ్లోరిడా ప్లే స్కూల్

### -ఎంఈఓ హెచ్చరించిన పట్టించుకోని యాజమాన్యం

### - ఇరుకు గదుల్లోనే విద్యార్థులకు విద్యాబోధన




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హైమద్పుర కాలనీ ముస్తఫా మజీద్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్లోరిడా ప్లే స్కూల్ నీ యాజమాన్యం నడిపిస్తున్నారు. సుమారు 50 కి పైగా అనుమతులు రాకముందే విద్యార్థుల అడ్మిషన్లు జరిగాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ రామారావు సిబ్బంది ఎంఈఓ కార్యాలయానికి పిలిపించి మందలించారు. అనుమతులు తీసుకోకుంటే పాఠశాలను సీజ్ చేస్తామని హెచ్చరించిన యాజమాన్యం మాత్రం పట్టించుకోకుండా యధావిధిగా పాఠశాలను నడుపుతున్నారు. పాఠశాలకు ఆర్ అండ్ బి ఫైర్ , ఈ టి ఆర్, శానిటేషన్, పర్మిషన్లు రాకున్నా పాఠశాలను ఏదేచ్ఛంగా నడిపిస్తున్నారు. గ్రౌండ్ లేకున్నా విద్యార్థులకు ప్లే స్కూల్ పేరుతో డబ్బులు దండుకుంటున్నారు. ఇరుకు గదుల్లో విద్యాబోధన పేరుతో భారీ వసూళ్లకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. బిల్డింగ్ పర్మిషన్ లేకున్నా ఫ్లోరిడా ప్లే స్కూల్ ని నడిపిస్తున్నారు. ఇలా గల్లీకొక పాఠశాలలని ఏర్పరచుకొని తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారు. జిల్లా విద్య శాఖ నిద్రమత్తులో ఉంటే ఇలాంటి ప్లే స్కూల్లో పుట్టుకు వస్తాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యా సంస్థలను సందర్శించిన ఐటిడిఎ పిఓ

అక్షరవిజేత మహబూబాబాద్



ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బాలికలు మహబూబాబాద్ ఏహెచ్ఎస్ ముత్యాలమ్మ గూడెం గూడూరు మండలం దామరవంచ గిరిజన సంక్షేమం అప్గ్రేడ్ చేసిన జూనియర్ కళాశాలలో తనిఖీ నిర్వహణ లో భాగంగా విద్యార్థులతో ఐటీడీఏ పీవో సంభాషించారు. అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు.అలాగే కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ ప్రాంతాలైన తాగునీటి నిర్వహణ సమస్యల కోసం ఆర్ఓ ప్లాంట్లు పరిశీలించారు.డైనింగ్ కాంప్లెక్స్,టాయిలెట్ సంబంధిత మరమ్మతులు ఏవైనా ఉన్నట్లు అయితే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పైకప్పు తాగునీటి సరఫరా లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గది మరియు డార్మిటరీ లలో లైట్లు మరియు ఫ్యాన్లు పరిశీలించారు.సంస్థల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులే కాకుండా,ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే,దానిని అవసరానికి అనుగుణం గా పూర్తి చేయాలాన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ఎర్రయ్య, ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
శుక్రవారం జూన్ 28,2024
హైదరాబాద్

## జూలై 1 నుండి ఏ కే ఆర్ స్టడీ సర్కిల్ లో నవోదయ ,సైనిక్ ,ఆర్ ఎం ఎస్ ,స్కూల్ కోచింగ్ లు ప్రారంభం

## ఏ కే ఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి రమణ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామి సంస్థ వికారాబాద్ ఏ కే ఆర్ వారిచే 4వ ,5వ, 6వ, 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం నవోదయ , సైనిక్ ఆర్ఎంఎస్ (రాష్ట్రీయ మిలిటరీ స్కూల్) స్కూల్ కోచింగ్ ని జూలై1 వ తేదీ సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు ఏ కే ఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి రమణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ వలన స్కూల్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి పోటీ పరీక్ష అయినా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం, ధైర్యం వస్తుందని ఆయన సూచించారు.మొదటి బ్యాచ్ కి ఉదయం 9నుండి సాయంత్రం 6వరకు, రెండవ బ్యాచ్ కి సాయంత్రం 6 నుండి సాయంత్రం 8:30 వరకు ఈ తరగతులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు మరిన్ని వివరాలకు 9441022571 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్



అక్షరవిజేత,దేవరకొండ
తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్ గిరిజన సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని గిరిజన సామాజిక వర్గం నుంచి ఇప్పటి వరకు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కలేదు,ఇప్పటికైనా గిరిజన సామాజిక వర్గానికి న్యాయం చేయడానికి దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా 70 శాతం జనాభా గిరిజన జనాభా కలిగి ఉండడం గిరిజనులలో గిరిజన మంత్రులు లేకపోవడం నిరాశకు గురి చేస్తుంది.కాబట్టి అత్యధిక గిరిజన జనాభా కలిగిన దేవరకొండ ప్రాంతానికి చెందిన నేనావత్ బాలు నాయక్ ను మంత్రివర్గంలో స్థానం కల్పించి గిరిజన బిడ్డల ఆత్మ గౌరవం పెంచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు

## లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని ఈనెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా




అక్షర విజేత దేవరకొండ
లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా పాల్గొననున్నగిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా మాట్లాడుతూ మా డిమాండ్స్ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంలో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి జీవో 33 ప్రకారం గిరిజనులకు ఇచ్చిన రిజర్వేషన్లను కొనసాగించాలి 9వ షెడ్యూల్లో చేర్చాలి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి బంజారాల దైవమైన శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి తండాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ఒక్కొక్క గ్రామపంచాయతీకి ఐదు కోట్లు కేటాయించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్ రాజు నాయక్ రాజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పొంగులేటి చొరవతో ఈనెల 28న మెగా జాబ్ మేళా

- 60 కంపెనీల తరపున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు
- 5,000మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం: ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో..ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది. విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలురాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త బ్యాటరీ రిక్షా పొగ నుండి స్వేచ్ఛను అందిస్తుంది - సరితమ్మ...

- బ్యాటరీ ఆటో రిక్షాలను ప్రారంభించిన.....
- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...
- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.





అక్షర విజేత గద్వాల్
భారతీయ నగరాల్లో తమ ఉనికిని చాటుకోవడం ప్రారంభించిన బ్యాటరీతో నడిచే ఆటో రిక్షాలు, సౌరశక్తి ద్వారా బ్యాటరీలను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశం మరో అడుగు ముందుకేసిందని జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు.. గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటియూసి కార్మిక సంఘ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆటో రిక్షాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసి,జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.... అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ రహదారులపై ఈ-రిక్షాలు కాలుష్యాన్ని తగ్గించగలవన్నారు...దేశవ్యాప్తంగా నగరాల్లో కాలుష్యం యొక్క ప్రమాదకర స్థాయిలపై చర్చలు జరుగుతున్నప్పటికీ, బ్యాటరీతో పనిచేసే ఇ-రిక్షాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చాని, చట్టపరమైన ఆమోదం పొందిన ప్రధాన నగరాలలో ఈ వాహనాలను ఇప్పటికే ఉపయోగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,మహ్మద్ ఇసాక్, నరహరి గౌడ్,టి.శ్రీనివాసులు, పులిపాటి వెంకటేష్, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్,డిటిడిసి నర్సింహులు, కొటేష్,నాగ శంకర్, రంజిత్ కుమార్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,సిపిఐ, ఏఐటియూసి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
%ఖ్తీ

## పోలీసులు ముమ్మారంగా వాహనాల తనిఖీలు



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలో గల బ్రాహ్మణపల్లి గేటు వద్ద గురువారం నాడు పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు ఈ తనిఖీలు పిట్లం సబ్ ఇన్స్పెక్టర్ నిరీష్ కుమార్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ లింబాద్రి గారి ఆధ్వర్యంలో తనిఖీలను నిర్వహిస్తున్నట్టు ఎస్సై లింబాద్రి తెలిపారు వాహన చోదకులు బండికి సంబంధించినటువంటి పత్రాలు బండికి వెనకాల ముందు భాగాన నెంబరు ప్లేటు కచ్చితంగా ఉండాలని బండికి సంబంధించినటువంటి ఇన్సూరెన్స్ గాని ఆర్సి గాని లైసెన్స్ గాని ఏవీ లేకున్నా బండ్లను వెంటనే సీజ్ చేయడం జరుగుతుందని వారు విజేత ప్రతినిధితో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి చారి సాయ గౌడ్ మరియు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ వచ్చారు.. వారి తో పాటు ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్ , పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు , మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారులి

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్న వసుకుల సత్యనారాయణ



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలోని చెందిన వసుకుల సత్యనారాయణ విద్యార్థి దశ నుంచి ప్రజా ఉద్యమాలలో, అడిషనల్ డివిజన్ ఇంజనీర్ గా బహుజన ఉద్యమాలలో, సామాజిక ఉద్యమంలో, సమాజ సేవలో, ఉంటూ అంబేద్కర్ వాదిగా అంబేద్కర్ భావజాలను కలిగి వివిధ ప్రజాసేవ కార్యక్రమంలో పాల్గొనందుకు గాను గుర్తించి జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీద అందుకున్నారు. అవార్డును సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టెడ్ కమిటీ మెంబెర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్ర%ౌవివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు .బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని తెలిపారు.







# జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయండి అని కేంద్రమంత్రి గడ్కారీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## కేంద్ర మంత్రి గడ్కారీ దృష్టికి తీసుకెళ్ళిన ఇతర అంశాలు

అక్షర విజేత గద్వాల్ 27/
మూడు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారులు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్వనపర్తి నుంచి మంత్రాలయము ఎర్రవల్లి చౌరస్తా నుంచి రాయచూర్ రహదారులపై ప్రతిపాదనలు పంపినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారుజోగులాంబ గద్వాల జిల్లా:జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయండి అని జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి గడ్కారీ కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు లు కలిసి జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయాలని కోరిన విషయం విధితమే. అయితే ఇదే సందర్భంలో మూడు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారులు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మీదుగా వెళ్లే జాతీయ రహదారులకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరిన సందర్భంలో వనపర్తి నుంచి మంత్రాలయం, ఎర్రవల్లి నుంచి రాయిచూర్ ఈ రెండు రోడ్ల నుంచి మనకు మూడు రాష్ట్రాలు అనుసంధానం అవుతుందని ఈ రోడ్లన్నీ నేషనల్ హైవే లు గా (4 లైన్స

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పైలెట్ నేనావత్ అరవింద్ చౌహాన్ కు ఘనంగా సన్మానం



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ లోని సెంటిమెరిస్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండ మండలంలోని గన్య నాయక్ తండ,గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ కుమార్ – బుజ్జి పుణ్య దంపతుల కుమారుడు నేనావత్ అరవింద్ చౌహాన్ పైలెట్ ఉద్యోగం పొందినందున సెంటిమెరిస్ హై స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ నక్షత్ర ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన పైలెట్ ఉద్యోగం పొందిన నేనావత్ అరవింద్ చౌహాన్ ను శాలువాతో సత్కరించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ నక్షత్ర ను కూడా శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో నివసించే అరవింద్ తల్లిదండ్రులు దేవరకొండ లో గల సెంటి మేరీ స్కూల్లో తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షపరంగా భవిష్యత్తు స్థలాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తున్నందుకు సెంటిమెరిస్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలను అభినందించారు. భవిష్యత్తులో ఈ స్కూల్లో పిల్లలు దేశానికి ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని కోరారు.అరవిందు చౌహాన్ ఉద్యోగ బాధ్యతతో పాటు సమాజానికి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ల కృష్ణచారి,ముసిని సత్యం, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మచారి, కొర్ర కిషన్ నాయక్ మరియు వనం బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# లోపించిన పారిశుధ్యం

అక్షర విజేత గద్వాల్ 27/
గద్వాల మున్సిపాలిటీ ఆఫీస్ ముందే మురికి కాలువ పారుతున్న పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్

# రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు విరమించుకోవాలి

## విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :
ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా... వ్యవసాయేతర భూముల విలువలు పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు పడతాయని పేర్కొన్నారు. అలాగే భేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు 6 గ్యారెంటీలు అమలు కాకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మంలోసుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నున్నా మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల ధరలు పెంచాలి కానీ వ్యవసాయేతర భూములు, స్థలాల ధరలను పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందని అన్నారు. బ్యాంకు లోన్లు చెల్లించే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ ఎలాంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలని, అదేవిధంగా ఎన్నికల ముందు కౌలు రైతులకు, రైతులకు 15 వేల రూ.లు రైతు భరోసా పథకం ఇస్తామని చెప్పి అవి గత ప్రభుత్వం తరహాలోనే సీజన్‌కు రూ.5000 చొప్పున ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీజన్‌కు రూ.లు 7500, కౌలు రైతులకు రూ.లు 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, రైతులకు పెట్టుబడి చాలా అవసరమని, కౌలు రైతులకు, రైతులకు కొత్త రుణాలు అందజేయాలని అలా అందచేయకపోతే, రైతులు ప్రైవేటు అప్పులకు వెళ్ళి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం మారి 7 నెలలు కావస్తున్నా, పేదలకు, వృద్ధులకు ఆసరా పింఛను ఇవ్వలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారు చెప్పినట్లుగా ఆసరా పెన్షన్లు అందిస్తున్నారని, తెలంగాణలో కూడా ఆసరా పెన్షన్లు రూ.లు 4000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప, మిగతావి ఏవీ సక్రమంగా అమలు చేయలేదని, గృహజ్యోతి 200 యూనిట్లు లోపు అని చెప్పినప్పటికీ అందరికీ అమలు కావడం లేదని, రూ.లు 500 కే గ్యాస్ అని చెప్పినప్పటికీ, అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, మహాలక్ష్మి పథకంలో 18 సం.లు నిండిన ప్రతి పేద వారికి రూ.2,500 ఇస్తామని అది కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు ఇస్తామని చెప్పినప్పటికీ అమలుకు నోచుకోలేదని, రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళ స్థలాలు వున్న వారికి 5 లక్షల రూ.లు స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పి అమలుకు నోచుకోలేదని, 2007 నుంచి సిపిఎం పార్టీ ఇళ్ళ స్థలాలపై ఎన్నో పోరాటాలు చేసిందని, ఇప్పటికీ ఇళ్ళ స్థలాల పోరాటాల కోర్టు కేసులున్నాయని, ప్రభుత్వ స్థలాలున్నప్పటికీ, అధికారులు వారికి ఇవ్వడం లేదని, ఇళ్ళ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు గత ప్రభుత్వం కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వమైనా ఆగస్ట్ లోపు రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి అందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీలు అమలు చేయకపోతే సెప్టెంబర్‌లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండిఏ, జలమండలి, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి ఫ్లైఓవర్, బాచుపల్లి – బౌరంపేట్, బహదూర్ పల్లి – కొంపల్లి రోడ్డు విస్తరణ పనులపై హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 3.97 కోట్ల రూపాయలతో శంకుస్థాపన జరిగి నేటికీ పూర్తి కానీ బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి మల్లంపేట వరకు 1.64 కోట్ల రూపాయలతో 1.20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను, మల్లంపేట్ నుంచి బౌరంపేట వరకు 2.07 కోట్ల రూపాయలతో సుమారు 4.80 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు, గండి మైసమ్మ నుంచి బహదూర్ పల్లి వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్, కరెంటు పోల్ షిఫ్టింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దీంతోపాటు మియాపూర్ నుంచి గండి మైసమ్మ వరకు కల 13.3 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా 1.50 కిలోమీటర్లు, కొంపల్లి – బహదూర్ పల్లి 7 కిలోమీటర్ల మార్గంలో సుమారు 5.74 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు వేస్తున్న పనుల్లో గల 2.8 కిలోమీటర్ల అటవీ శాఖ భూములకు అనుమతి తీసుకోని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసుఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవా రత్న జాతీయ అవార్డు ను అందుకున్న మాద గోవర్ధన్ గౌడ్




అక్షరవిజేత, దేవరకొండ టౌన్
సేవా రత్న జాతీయ అవార్డు –2024 సంవత్సరమునకు గాను పి.ఏ.పల్లి మండలం. అక్కంపల్లి గ్రామానికి చెందిన మాద గోవర్ధన్ గౌడ్ అందుకున్నాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో నుండే డా.బి.ఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద లను ఆదర్శం గా తీసుకొని సామాజిక సేవా దృక్పథంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అయిన చదువు వెలుగు, జన్మభూమి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,మొక్కల పెంపకం,పల్స్ పోలియో మొదలగు వాటిలో చురుకుగా పాల్గొన్నాడు. కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాడు , మహిళా సాధికారత,యువత సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన మొదలగు అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేది.పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం తగు సహాయం అందించడంలో ముందు ఉండేది.వృద్ధులకు,పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది, మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వాహణ మొదలగు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసినాడు. బహుజన సాహిత్య అకాడమీ (బీ .ఎస్ .ఏ) గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి సేవా రత్న జాతీయ అవార్డు కు ఎంపిక చేసినారు,జూన్ 25 వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7 వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది డెలిగేట్స్ హాజరు అయినారు.అవార్డు అందజేసిన వారి తో పాటు బీ .ఎస్ .ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతం , రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ... నా యొక్క సేవలను గుర్తించి అవార్డు అందజేసిందుకు బీ .ఎస్ .ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.మేము సద్గురు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినాము దాని ద్వారా మాయొక్క సేవలను విస్తృతం చేస్తామని తెలిపారు.

# 90 రోజులపాటు డీఎస్సీ ని వాయిదా వేయాలి: బిఆర్ యస్ జిల్లా యువ నాయకుడు బండారి సునంద్

అక్షర విజేత గద్వాల్ 27/
గద్వాల్ జిల్లా కేంద్రం లో విలేకర్ల సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకుడు బండారి సునంద్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కి కనీస అవగాహన ఉంటే డీఎస్సీ నీ 90 రోజుల పాటు వాయిదా వేయాలి. నిరుద్యోగుల ఉసురు పోసుకోకుండా ఉండాలి అంటే వాయిదా వేయాలి అని అన్నారు.
ఎందుకు అంటే మొన్న జరిగిన టెట్ లో దాదాపు 10 వేల మంది క్వాలిఫై అయ్యారు కాబట్టి కనీసం 3నేలల టైం ఇవ్వకపోతే ఎలా అని అన్నారు.కాబట్టి వాయిదా వేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా లు చేపడతాం అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎస్సీ అభ్యర్థిలు కనీస టైం ఇవ్వకుండా ఇలా చేయడం నియంత పాలన గా ఉంటుంది కాబట్టి ఆలోచన చేసి విద్యాశాఖ అధికారులుకు చెప్పి డీఎస్సీ 3నేలల తర్వాత పెట్టాలి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్ మరియు ఉదయ్ ఉన్నారు.

# గద్వాల వైద్యుల చర్చలు సఫలం సమ్మె విరమించిన వైద్యులు..

అక్షర విజేత గద్వాల్ 27/
గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల డిఎస్పీ సత్యనారాయణ, గద్వాల సిఐ భీం కుమార్ లు జిల్లా డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.జరిగిన సంఘటనపై విచారణ చేపడతామని, ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని,సమ్మె విరమించాలని అధికారులు కోరడంతో సమ్మె విరమిస్తున్నట్టు డాక్టర్లు తెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
శుక్రవారం జూన్ 28,2024
హైదరాబాద్

# టై బజార్ వేలంపాట వాయిదా



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో గల జై బజారు వేలంపాట గురువారం రోజు కొనసాగించగా ప్రభుత్వానికి సరిపడా రేపు రానందున వేలంపాటను వాయిదా వేసుకున్నట్టు స్పెషల్ ఆఫీసర్ కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు తిరిగి ఈ వేలం పాటను శనివారం రోజున వేయబడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ యు ఓ యాదగిరి ఎంపీడీవో బ్రహ్మం మరియు వేలం పాటలు పాల్గొనేందుకు వచ్చినటువంటి కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత గద్వాల్ 27/నూతనంగా నియమితులైన జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఐపీఎస్ ముస్లిం మైనారిటీ నాయకులయిన ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఘనంగా సత్కరించిరు ఈ సందర్భంగా అడ్వకేట్ షఫీవుల్లా, ఇక్బాల్, ముజాహిద్, నూతన సవరణ %జఞాజ% పుస్తకాన్ని అందించారు. వీరితో పాటు చాంద్ ఇసాక్, రెహ్మాన్, ఫైజ్ తదితరులు పాల్గున్నారు..



# ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలకు విద్యాబోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యా బోధనా చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము జిల్లా లో మున్సిపాల్టి పరిదిలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డి పెట్, యు పి ఎస్ ఉర్దూ మీడియం స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యెన్నె పల్లి, అంగన్వాడి కేంద్రం -1 , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వికారాబాద్, ఎం పి పి ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు బాగుండి , సరిఅయిన విద్యా బోధనా ఉంటేనే పిల్లలు బాగా చదువుకోగలుగుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రము ప్రాథమిక పాఠశాలల నుండి పిల్లలకు ఇంగ్లీష్ లో రాయడం, చదవడం నేర్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రము పిల్లలతో ఇంగ్లీష్ పోయమ్స్, ఎబి సి డి లు చదివించారు. పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు.

అన్ని స్కూల్స్ లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన పనులకు ఇప్పటి వరకు వచ్చిన బడ్జెట్ లో చేసిన పనులను పరిశీలించారు.బడ్జెట్ ఎంత వచ్చింది, ఏమేమి పనులు చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు , ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్,టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ , కిచెన్ షెడ్ ,త్రాగునీరు , ఎలక్ట్రిసిటీ, పాన్స్ , లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ బగిరత వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. ప్రతిఒక స్కూల్ బిల్డింగ్ ల పై బాగం లో నీరు నిలువ కుండ చర్యలు తీసుకోవాలని ,ఉన్న పేమెంటు లోనే ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , మండల విద్యాదికారి బాబు సింగ్, పాఠశాలల ప్రదనోపాద్యాయులు అనంత రెడ్డి, యునూష్ , శ్రీశైలం, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ

**చిలిప్ చెడ్ మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
గురువారం నాడు చిలిప్ చెడ్ మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ ని మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యూరియ 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతు సేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.

ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ పేపర్ లీక్ ప్రధాని మోడీ బాధ్యతా వహించాలి

## జంతర్ మంతర్ వద్ద ధర్నా లో పాల్గొన్న అచ్చంపేట యూత్ కాంగ్రెస్ నేతలు




అక్షర విజేత:అచ్చంపేట
డిల్లీ లో నిట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ ఆద్వర్యంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి పిలుపు మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల ప్రకారం అచ్చంపేట కు చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి చత్రు నాయక్,రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము,అచ్చంపేట అసెంబ్లి ప్రెసిడెంటు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య,నర్శిహ్మ నాయక్,జాన్ పాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.మోడీ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానీ మోసం చేశారు అని అన్నారు.నీట్ పేపర్ లీక్ చాలా దుర్మార్గ పు చర్య అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతా వహించి,ప్రధాని పదవికి చేతగాని తనంగా భావించి రాజినామ చేయాలీ అని అన్నారు.నిట్,నెట్ పేపర్ లీక్ నిందుతలను శిక్షించాలి అని డిమాండ్ చేశారు.

# నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ. చేసిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో



అక్షర విజేత
మందమర్రి
మందమర్రి మండలం జెడ్ పి ఎస్ ఎస్ బాయ్స్ స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి .వచ్చి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి వెళ్లాలి .అలాగే ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లొద్దు.అన్నీ అన్నారు.ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ చేసే సేవా కార్యక్రమాలను వారి బృందాన్ని అభినందించారు.అనంతరం వ్యవస్థాపన అధ్యక్షుడు షేక్ ఆజీమోద్దీన్ మాట్లాడుతూ.యువత చెడు మార్గంలో వెళ్లకుండా మంచి వైపై వెళ్తూ మంచిగా చదువుకుంటూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అలాగే ప్రతి ఒక్కరిలో సేవా భావం ఉంటూ మీరు కూడా చేత నివ్వాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షుడు నంది పాట రాజ్ కూమార్, కార్యదర్శి .సంజీవ్ , ఎండీ జావిద్ పాషా ,సుందర్, అజయ్,లోబో చింటూ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు



అక్షర విజేత సిద్ధిపేట
కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అరులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న జడ్పీ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి చూపించామని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతులు ఇచ్చిన రైతు రుణమాఫీ కూడా అమలు చేస్తామని. అందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు కలిసి మెలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రియాజ్ సఖి ఆనంద్ బుచ్చిరెడ్డి సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మధు సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయస్. రాషాద్ నజ్జ్ తదితరాలు పాల్గొన్నారు

# కొండ పోచమ్మ కాల్వ మాకొద్దు అంటూ చిన్న చింతకుంట రైతులు ఆందోళన

**ప్రాణాలయిన అర్పిస్తాం మా భూమిని మేము కాపాడుకుంటాం**

**భూమికి భూమి ఇవ్వాలి లేదంటే కాలువ పనులు నిలిపి వేయాలని డిమాండ్**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ నియోజకరవర్గం చిన్న చింతకుంట గ్రామ శివారులోని పంట పొలాల వద్ద రైతులు ధర్నా చేపట్టారు. కొండపోచమ్మ సాగర్ కొరకు చేసే భూసేకరణను వెంటనే నిలిపివేయాలంటూ, భూములు కోల్పోయాక సాగర్ ద్వారా వచ్చే నీళ్లు ఏం చేసుకోవాలని రైతులు ఆవేదన చెందారు. కేవలం వ్యవసాయం మాత్రమే చేసుకునే తమ దగ్గర భూములు లాక్కోవద్దంటు పంట పొలాల వద్ద రైతులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రైతులు మా కొద్దు మాకొద్దు కొండపోచమ్మ కాలువ మా కొద్దు, భూ సేకరణ వెంటనే నిలిపి వేయాలి, ప్రాణాలయిన అర్పిస్తాం మా భూమిని మేము కాపాడుకుంటాం అని రైతులు స్లోగన్లు ఇచ్చారు. రైతులు చాలా కాలంగా నిరసనలు తెలుపుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఇటీవల ఆర్డీవో ఆధ్వర్యంలో అభ్యంతరాలు సేకరించిన ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రైతులకు భూమికి భూమి ఇవ్వాలి అన్నా డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే చిన్న చింతకుంటా ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని రైతులు ఇటీవల ఆర్డీవో ఆధ్వర్యంలో అభ్యంతరాలు సేకరించిన ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రైతులకు భూమికి భూమి ఇవ్వాలి అన్నా డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే చిన్న చింతకుంటా ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని రైతులు హెచ్చరించారు..



## ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ప్రధానోపాధ్యాయులు



అక్షరవిజేత,చారకొండ:
పదోన్నతి పై బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్.గురువారం చారకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పి ఈ టి అంజయ్య,రజిత,సుందర్, సరిత లను బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు.అదేవిధంగా నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయుడు భగవాన్ రెడ్డి ని మాజీ ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు దొంగలించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



అక్షర విజేత:అచ్చంపేట
అచ్చంపేట పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం రికార్డుఅసిస్టెంట్ వెంకటయ్య బాలస్వామి లకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లాకు సంబంధించి ఆశ్రమ పాఠశాలలో ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలను అందులో పనిచేసే వర్కర్లు దొంగతనంగా తీసుకుపోయి పాత సామానుకు అమ్ముకున్నారని వారన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలు అందించాలని పంపితే జిల్లా డిటీడీయో అదే విధంగా జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకుపోవడం వలన వర్కర్లు వాళ్ళు ఇష్టానుసారంగా అమ్ముకున్నారని వారన్నారు జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకుండా లక్షల రూపాయలు జీతాలు తిని నిమ్మకు నీరెట్టినట్టుగా అధికారుల పరిరక్షణ లోప లోపంగానే వాళ్లు ఎప్పటినుంచో ఇలా అమ్ముకుంటున్నారు కాబట్టే ఎవరి భయం లేకుండా పాలు పాఠ్యపుస్తకాలు అమ్ముకున్నారని వారన్నారు సమగ్ర విచారణ చేసి జిల్లా డిటీడీఏ పై సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ సునీల్ ఆంజనేయులు అభిరాం తదితరులు పాల్గొన్నారు

## రైతు దారుణ హత్య.

### నిందితులను త్వరలో పట్టుకుంటాం.

### రామాయంపేట ఎస్ ఐ రంజిత్.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం ఉదయం లక్ష్మాపూర్ గ్రామ శివారులో చేపురు రమేష్ అతని భార్య మరియు అతని కొడుకులు కలిసి అదే గ్రామానికి చెందిన రాగుల అశోక్ అనే వ్యక్తిని భూ వివాదాల నేపథ్యంలో ఈరోజు ఉదయం వారి యొక్క భూమి వద్ద గొడ్డలితో బండరాయితో బలంగా అశోక్ తలపై కొట్టి చంపినారు. అని అశోక్ యొక్క తమ్ముడైన శేఖర్ పోలీస్ స్టేషన్ కి వచ్చింది ఫిర్యాదు చేసినారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేయాగా, సీఐ వెంకటరాజు గౌడ్ విచారణ ప్రారంభించడం జరిగింది.

## నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా?

**-మళ్లీ రోహిత్ వేముల రోజుల్లోకి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.**

**-సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం. ఎస్ఎఫ్ఐ**


**-అంబేద్కర్ చౌరస్తాలో హెచ్ సి యు వి.సి దిష్టిబొమ్మ దగ్ధం**

**-ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
నిరసన తెలుపడం నేరమా? నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా? మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం.విద్యార్థుల పోరాటానికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగాఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో హెచ్ సి యు వి.సి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ...హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తూ మరో ఐదు మంది విద్యార్థులకు పదివేల ఫైన్ వేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయి. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని , అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి.తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి,జిల్లా కమిటీ సభ్యులుభరత్,సాయి,కుమార్,స్వాములు,వెంకటేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్య వ్యవస్థకు కొమ్ము కాస్తున్న విద్య సంస్థ


Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive exams
FEE STUCTURE FOR 2024-25
STATE TECHNO

| S.NO | CLASS | DAY SCHOLAR TUITION FEE | DAY SCHOLAR CONCESSION | DAY SCHOLAR NET FEE | RESIDENTIAL TUITION FEE | RESIDENTIAL CONCESSION | RESIDENTIAL NET FEE |
|---|---|---|---|---|---|---|---|
| 1 | NURSERY | 25000 | | | | | |
| 2 | LKG | 27000 | | | | | |
| 3 | UKG | 29000 | | | | | |
| 4 | I | 31000 | | | | | |
| 5 | II | 33000 | | | | | |
| 6 | III | 35000 | | | | | |
| 7 | IV | 37000 | | | | | |
| 8 | V | 39000 | | | | | |
| 9 | VI | 43000 | | | | | |



అక్షర విజేత పరిగి
సంపదనే ధ్యేయం అన్నట్లు ఉంది నేటి చదువులు, కార్పొరేట్ పాఠశాలలు వచ్చిన తర్వాత పేద ఇంట్లో పిల్లలు చదువుకోవాలంటే చదువు అందని ద్రాక్షగా మారింది అని చేపవొచ్చు, ప్రభుత్వం ఎన్ని రూల్స్ పెట్టిన కార్పొరేట్ విద్యాసంస్థలు వచ్చిన తర్వాత వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. విద్య సంస్థలు కనీసం పాటించాల్సిన నియమాలుజి ఓ 246 ప్రకారం పేరెంట్ టీచర్స్ అసోసియేషన్, ఇష్టబ్లిష్మెంట్, అడ్మినిస్ట్రేషన్ మరియు ప్రైవేట్ స్కూల్స్ ఫీ కంట్రోల్ చేయాలి. గవర్నమెంట్ మెమో నెంబర్ 35 ప్రకారం జిల్లా ఫీ రెగ్యులేషన్ కమిటీ నిర్వాయించాలి, ర్ సి నెంబర్ 564/%జూం%3. కండక్ట్ అఫ్ ఎగ్జిబ్యూషన్ ఆన్ థీమ్ అఫ్ దిశస్టర్ మానేజ్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం. ర్ సి నెంబర్ 564/%జూం%3 భారత్ దేశం సుప్రీమ్ కోర్ట్ ఆదేశాల ప్రకారం టైం బాండ్ ఇంప్లీమెంటేషన్ అఫ్ ది నేషనల్ గైడలైన్స్ అఫ్ స్కూల్ సఫ్టీ. నిర్వహించడం.ప్రతి పాఠశాల కు ఆట స్థలం, ఫైర్ సఫ్టీ, గ్రీవెన్స్ రెడ్రెసిల్ నిర్వహించడం. ఏ ఒక్క పాఠశాల లో పాఠ్య పుస్తకాలు, తిను బండరాలు అమ్మరాదు.
ప్రతి స్కూల్ బస్సు డ్రైవర్ కి నెలలో రెండు సార్లు స్టానిక రోడ్ రవాణా అధికారితో, శిక్షణ ఇప్పించాలి ఏ ఒక్క స్కూల్ కు రెసిడెన్సీ కూడా సెమీ రెసిడెన్సీ, టాలెంట్ మల్టీ టాలెంట్, పేర్లు పెట్టరాదు.ఐఐటీ ఫౌండేషన్ అని పిల్లల తల్లిదండ్రులకు మాయమాట్లు చేపి సపరేట్ ఫీ వాసులు చేయరాదు. ప్రతి స్కూల్ లో అడ్మిషన్స్ ఐనా పిల్లలో కనీసం 25% విద్య హక్కు చట్టం అమలు చేయాలి.స్కూల్ బస్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించరాదు ప్రతి స్కూల్ లో ఫీ కమిట నిర్వహించాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ రూల్స్ తుంగలో తొక్కి ఏ ఒక్క పాఠశాల కూడా కనీస గైడలైన్స్ పాటించడం లేదు. కార్పొరేట్ విద్య వ్యవస్థ వచ్చాక అంతా వ్యాపారంగా మారింది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఏలాంటి అనుమతులు ఇవ్వకుండానే శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం అధికారుల కుమ్మక్కుతో ఇలాంటి అనుమతి లేకుండానే ఇప్పటికే రెండువందల యాభై అడ్మిషన్స్ పూర్తి చేసుకొని అధికారుల అండదండలతో ఇస్తాను సారంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఓ పక్క బిల్డింగ్ కన్స్ట్రక్షన్ జరుగుతుంటే మరో పక్క పిల్లలకు అడ్మిషన్లు, చదువులు కొనసాగిస్తున్నారు బిల్డింగ్ వర్క్ శబ్దాలు వస్తుండగా మరోపక్క చదువులు నేర్పిస్తున్నారు.కావున అధికారులు స్పందించి వెంటనే చర్యలు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లి తండ్రులు ప్రజలు కోరుతున్నారు
పరిగి ఎంఈఓ హరిచందర్ వివరణ :
పర్మిషన్ గురించి పెట్టుకున్నారు. పైనుంచి ఇంకా ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఒకవేళ అనుమతి ఇచ్చిన ఇవ్వకపోయినా అడ్మిషన్లు తీసుకొని స్కూల్ నడపొచ్చు.

## సిద్దిపేటలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం





అక్షర విజేత సిద్దిపేట
గురువారం రోజు సిద్దిపేట జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం రెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సమావేశానికి మాజీ రాష్ట్ర మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీలు కూర రాఘోత్తంరెడ్డి, వంటేరు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్ జడ్పీటీసీలు, ఎంపీపీలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం, విద్యా, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి, జిల్లా పంచాయతీ విభాగం మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, స్త్రీ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమం తదితర శాఖల పై సమీక్ష నిర్వహించారు.సభ్యులకు పదవి కాలం వచ్చేనెలతో ముగియనుండడంతో సభ్యులు వారి పదవి కాలంలో చేసిన పనులను, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సభ్యులను, జిల్లా పరిషత్ చైర్పర్సన్, మంత్రి, మాజీ మంత్రి మరియు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.గడిచిన ఐదు సంవత్సరాలుగా జడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా ప్రజాసేవలో ఉన్న మీరు ప్రజల గుర్తింపు పొంది భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను చేపట్టి ప్రజా శ్రేయస్సుకోసం మరింత కృషి చేయాలని అందుకు తన మద్దతు ఉంటది. అన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు.. మిగతా సమయం ప్రజా అభివృద్ధి కోసం పాటుపడదాం.గతంలో జిల్లా మంత్రిగా తన్నీరు హరీష్ రావు కృషి చేశారు. ప్రస్తుతం జిల్లా మంత్రిగా నేను అన్ని విధాలుగా కృషి చేస్తాను.రానున్న రోజుల్లో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ ఆరు గ్యారెంటీలలో అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తుంది.రాష్ట్రంలో 26 వేల పాఠశాలలో 1100 కోట్ల రూపాయల వ్యయంతో కలరింగ్, చిన్నచిన్న రిపేర్లు నిర్వహించాము.మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ.పదవ తరగతిలో గత ఆరు సంవత్సరాలుగా మొదటి రెండు స్థానాల్లో జిల్లాను నిలిపినందుకు అధికారులకు అభినందనలు.గతంలో లాగానే రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వాలి.మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన బడుల పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలి.జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా ప్రాంగణ, వృద్ధాశ్రమం మరియు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ లను ఉపయోగంలోకి తీసుకురావాలి.జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ.గడిచిన ఐదు సంవత్సరాలు జడ్పీ చైర్ పర్సన్ గా ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాను ప్రస్థానంలో నిలిపేందుకు కృషి చేశాను.సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు.ఇతర జిల్లాలు ఈర్ష పడేలా సిద్దిపేట జిల్లా అభివృద్ధి చెందింది.నాతోటి జడ్పిటిసిలు, ఎంపీపీలు భవిష్యత్తులో ఏ పదవిలో ఉన్న జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలి.నన్ను ఒక కుటుంబ సభ్యురాలుగా భావించి నన్ను ప్రోత్సహించిన నా పై స్థాయి ప్రజాప్రతినిధులకు నాతోటి వారికి ధన్యవాదాలు. అన్నారు.టీచర్ గానే ఉంటది అనుకున్నా నా జీవితం నా జీవిత భాగస్వామి రాధాకృష్ణ శర్మ కృషితో ఉన్నత పదవిని పొందాను.నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు కృతజ్ఞతలు అన్నారు.



## గేడ్డ లను మూసేస్తూ కమర్షియల్ నిర్మాణాలు- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు





అక్షర విజేత విశాఖ బ్యూరో:: పేదవాడు రోడ్డు పక్కన ఒక చిన్న బడ్డీ పెట్టుకుంటే అది ఆక్రమణ, మరి డబ్బులు ఉన్నవాడు గెడ్డలను మూసేసి వ్యాపార సముదాయాలను నిర్మిస్తే దానిని జీవీఎంసీ అధికారులు, స్థానిక నాయకులు ఏమని సంబోధిస్తారో వారికే తెలియాలి, జీవీఎంసీ విమాన నగర్ 100 అడుగుల రోడ్డులో గల కమ్యూనిటీ హాల్ ఎదురుగా గెడ్డపై స్లాబులు వేసి వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న జీవీఎంసీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు, ఈ విధముగా గెడ్డలపై స్లాబులు వేసి షాపులో నిర్మించి వేళల్లో హద్దులు వసూలు చేస్తున్నారు, ఈ గెడ్డలను ఈ విధంగా ఆక్రమిస్తే గెడ్డలలో పేరుకుపోయిన చెత్తాచెదారం ను ఎలా శుభ్రం చేస్తారు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, ఈ విధంగా గెడ్డలపై స్లాబులులు వేసి నిర్మాణాలు చేపట్టడం వల్ల గెడ్డలలో పూడికలు పేరుకుపోయి, పూడికలు తీసే అవకాశం లేక రానున్న వర్షాకాలంలో ఈ గెడ్డలు రోడ్లపైకి ఉండే అవకాశం ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు, అదే ఒక పేదవాడు తన కడుపు నింపుకోవడానికి, తన కుటుంబాన్ని పోషించుకోవడానికి, ఒకప్పుడు ఇదె హిమాన్ నగర్ లో రోడ్డు పక్కన బడ్డీలు పెట్టుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే ఇదె కాలనీవాసులు జీవీఎంసీ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి బడ్డీలను అక్కడ నుంచి తరలించే వరకు అధికారుల ప్రాణాలు తోడేశారు, దీంతో అధికారులు ఆ బడ్డీలను తొలగించి పెదవాడి పొట్ట కొట్టారు, మరి ఈరోజు గెడ్డలను ఆక్రమించి కమర్షియల్ నిర్మాణాలను చేపట్టి వేలల్లో అద్దెలను వసూలు చేస్తున్న కాలనీవాసుల పట్ల జీవీఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ఇటువంటి ఆక్రమణలపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 33 మందికి జైలుకి తరలింపు

అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పరిధిలో చిట్యాల,రేగొండ, మొగుళ్ళపల్లి టేకుమట్ల ,ఘనపూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల వివిధ కేసులలో నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితులు భూపాలపల్లి కోర్టులో వాయిదాలకు సరియైన సమయంలో హాజరుకాని వారిపై మేజిస్ట్రేట్ నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేయనైనది. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఐపీఎస్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయిన నిందితులని 33 మందిని కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ %చీ%.రామచంద్రా రావు ఉత్తర్వుల ప్రకారంలి వారిని ఖమ్మం జైలుకు తరలించనైనదని చిట్యాల సిఐ డి.మల్లేష్ తెలియజేసినారు. మరియు ఇప్పటికైనా నిందారోపణలు ఎదుర్కొంటున్న ఉన్న వారు ఎవరైనా కోర్టు నిర్దేశించిన సమయానికి కోర్టులో హాజరు అయ్యి కోర్టు విచారణకి తప్పనిసరిగా సహకరించాల్సిందిగా లేనియెడల నాన్ బెయిలబుల్ వారంటీ జారీ అయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న చిట్యాల సీఐ డి.మల్లేష్ ,ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఘన్పూర్ ఎస్సై సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, మొగుల్లపల్లి ఎస్సై అశోక్ ,టేకుమట్ల ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారుమేజిస్ట్రేట్ %చీ%.రామచంద్రా రావు ఉత్తర్వుల ప్రకారంలి వారిని ఖమ్మం జైలుకు తరలించనైనదని చిట్యాల సిఐ డి.మల్లేష్ తెలియజేసినారు. మరియు ఇప్పటికైనా నిందారోపణలు ఎదుర్కొంటున్న ఉన్న వారు ఎవరైనా కోర్టు నిర్దేశించిన సమయానికి కోర్టులో హాజరు అయ్యి కోర్టు విచారణకి తప్పనిసరిగా సహకరించాల్సిందిగా లేనియెడల నాన్ బెయిలబుల్ వారంటీ జారీ అయితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న చిట్యాల సీఐ డి.మల్లేష్ ,ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఘన్పూర్ ఎస్సై సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, మొగుల్లపల్లి ఎస్సై అశోక్ ,టేకుమట్ల ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

## 7న రవీంద్ర భారతి, హైదరాబాద్ లో మాదిగ హక్కుల ఉద్యమ సభ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : చాటింపులకు, పెండ్లిళ్ళకు, చావులకు పరిమితమైన, మాదిగ హక్కుల ఉద్యమం మొదలైన నుండి 30 సంవత్సరాలు రజతోత్సవాలు జరుపుకుంటున్న నా మాదిగ జాతి (శబ్దం) నా డప్పుకు గణమైనటువంటి రజతోత్సవాలు జరుపుకోవడానికి ప్రతి పల్లె నుండి ఢిల్లీ వరకు 30 వసంతాలు (7 జూలై 1994) పూర్తిచేసుకుంటున్న మన మహా శబ్దం (డప్పు)కు మాదిగ కులములో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యతగా జూలై 7న దండోర పుట్టిన సంబరాలను అంబరాలకు తాకేటట్లుగా ప్రతి మాదిగ ఇంట్లో పండుగ జరపాలి. పదునైన ఆరే పంది కత్తి, పంద్రాయి, గూటం, తోలు, లంద మన వృత్తిలో భాగమైన ప్రతి పనిముట్టును జూలై 7వ తారీఖున గుర్తుచేసుకొని గణంగా సత్కరించుకుందాము. కిర్రు కర్రు చెప్పు నోయమ్మ మానవాళి కాలికి మెత్తనైన పరుపునోయమ్మ దశాబ్దాల తరబడి శ్రమను నమ్మి బ్రతుకుతున్నా ఈనాటికి గుంటెడు భూమి లేకున్న బాధపడే నేను నమ్ముకున్న స్త్రీ రెండు చేతులు, రెండు కాళ్ళను పదునైన కత్తులుగా తయారుచేసి ఎంతటి బండనైనా కొండనైన పాకిన బలశాలి నా మాదిగ అన్న, సంస్కృతి వ్యవసాయ రంగాలకు ఆనాడే దుక్కిలు దున్ని, మొక్కను పాతి, మొక్కకు ఎలా నీరు పోయాలి. మోట బావులు తొండంతో నీళ్ళు తీసి, నాటిన మొక్కను కంటికి రెప్పలా కాన్పు అయ్యేంత వరకు కాపాడుకున్నారు. ఇంట్లో విత్తులు లేవని ఏనాడు బాధపడలే, తోటి మానవులకు శ్రమచేసి కడుపునిండ అన్నం పెట్టడం, తన కాళ్ళకు చెప్పులు లేకున్న తోటి వారికి చెప్పులు కుట్టి, వారిని ఆదుకోవడం, తొడగడానికి చినిగిపోయిన అంగి, చిల్లులు పడ్డ నెక్కరుతో డప్పు సంకనేసుకొని ధనధన మోగిస్తుంటే పక్కనున్న పదిమంది చూసి వారే వాహ్ మాదిగన్నా, శబాష్ మాదిగన్న అలా మొదలై ఈ శబ్దం నుండి మన హక్కులు అడగాలని 7 జూలై 1994న ఈడుముడి గ్రామం నుండి మొదలై ప్రతి పల్లెకు డప్పు ప్రయాణమై ఎబిసిడి హక్కులు మేమెంతో మాకంత వాట 59 కులాలకు డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ కల్పించిన రిజర్వేషన్లను సమాన పంపిణికై సాగిన ఉద్యమంలో ఎస్సీ లను ఎబిసిడి లుగా విభజించాలని ప్రతి ఊరు ఊర దండోర శబ్దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కంగుతినేటట్లుగా, మాదిగల వైపు చూసేటట్లుగా డప్పుల మోతలతో మాదిగల సమూహాన్ని కూడగట్టి ఎస్సి లను ఎబిసిడి గా చేయాలని ప్రధాన డిమాండుతో రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్రంలో భారతదేశంలో గొప్ప చారిత్రక ఉద్యమం నడిపినాం. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఎంతో మంది మాదిగ బిడ్డలు తమతమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సురేందర్ దామోదర్ మహేష్ భారతి లాంటి 12 మంది ఉద్యమంలో అసువులు బాశారు. వేలాది మంది జైల్ల పాలై కేసులలో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇలాంటి కుల ఉద్యమం మహోన్నతమైన కుల ఉద్యమంగా విరజిమ్మింది. మాదిగ అమర వీరులను స్మరించుకొంటూ, వారి త్యాగాలను నెమరేసుకొంటు ఇప్పటికి ఏదో ఒక పల్లె ఒక మూలన, ఒక జిల్లాలో ఎంఆర్పిఎస్ పేరు మీద సమావేశాలు, సదస్సులు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూనే ఉన్నారు. మాదిగలంతా కలిసి పోరాటాలు చేస్తూనే ఉన్నారు. పాలకులు వారి యొక్క స్వార్థం కోసం మన సంఘాలను, నాయకులను వాడుకొంటూనే ఉన్నారు. వారికి దాసోహం పలికినప్పుడల్లా వర్గీకరణ 100 రోజులలో అయ్యేది సంవత్సరాలు గడచిపోతుంది. తెలంగాణ రాష్ట్రములో నూటికి 70శాతం మాదిగలు ఉన్నా, పదవులు, ఉద్యోగాలు, అవకాశాలు పొందేకాడ ఎక్కడో దూరముగా నెట్టివేయబడుతున్నారు. ఉదాహరణకు మొన్న జరిగిన పార్లమెంటులో చూసినాము కదా. యూనివర్సిటీలలో వీసీ పోస్టులను, ఉన్నత విద్యామండలి చైర్మన్ వంటి పదవికాని గ్రూప్ 1, గ్రూప్ 2 లలో అవకాశాలు పొందేకాడ మాదిగలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుంది. ఈ అన్యాయం గురించి ఇది అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసి కూడ ఎవరి జనాభా దామాషా ప్రకారంగ వారి వాట పంచాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే కాడ లేదు. మన దేశంలో ఇప్పటికి జనాభా నిష్పత్తి ప్రకారంగా రాజకీయ ఉద్యోగ అవకాశాలు, రావలసిన అవకాశాలను పొందుపరుస్తున్నారు. కాని ఈ రాష్ట్రంలో అలా జరగడం లేదు. సమాన అవకాశం కోసం పుట్టిన దండోర ఉద్యమం ఆ అవకాశాలు పొందేకాడ దూరం ఉంటున్నాం. దయచేసి విద్యావంతులు, మేధావులు, ప్రొఫెసర్లు, లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, కుల సంఘాలు నడిపే నాయకులు మొదట్లో ఎట్లయితే కుల సంఘాలు ప్రజా సంఘాల మద్దతు తీసుకొని పోరాటం నడిపామో, ఇప్పుడు కూడా మాదిగ అమరవీరుల సాక్షిగా అందరం కలిసి ఎస్.సి వర్గీకరణ డిమాండ్ ఒక్కటే ఎజెండా, ఒక్కటే నినాదం, ఎబిసిడి ల వర్గీకరణ నినాదానికి అందరు కలిసి రావలసిన అవసరం ఈ తరుణంలో ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోసాని, జిల్లా అధ్యక్షులు మోహన్, నగర అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు నడిపిన మాజీ సీఎం కేసీఆర్? - సోషల్? మీడియాలో వైరల్?



అక్షర విజేత మహేశ్వరం
రోడ్డుపై మాజీ సీఎం కేసీఆర్? కారును నడిపారు. అదేంటి బీఆర్?ఎస్? అధినేత కారు నడపడం ఏంటని అంతా ఆశ్చర్యపోతున్నారు! స్వయంగా కేసీఆర్?నే తన పాత ఓమ్నీ కారును కాలు శస్త్ర చికిత్స తర్వాత నడిపారు. ఇది కూడా డాక్టర్లు కారు డ్రైవ్? చేయమని ఇచ్చిన సలహాతో. పైన ఉన్న చిత్రం చూస్తే మీకు ఏదో డౌట్? వచ్చే ఉంటుందే. అదే కారు డ్రైవింగ్? చేస్తున్న వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్? అని? అసలు బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్? ఏంటి? కారు నడపడం ఏంటని ఆశ్చర్యపోతున్నారా? ఎప్పుడూ సభలు, సమావేశాలు అంటూ రాజకీయాల్లో బిజీబిజీగా ఉండి ప్రత్యర్థులపై విరుచుకుపడే కేసీఆర్?నే చూశాం. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా ఎప్పుడూ చూడని సన్నివేశం చూస్తున్నాం. అదే బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్? ఓమ్నీ వ్యాన్? నడపడం. ఓమ్నీ వ్యాన్? స్టీరింగ్?ను తన చేతుల్లోకి తీసుకుని కేసీఆర్?నే స్వయంగా డ్రైవింగ్? చేశారు. ఇప్పుడు ఈ ఫొటో సోషల్? మీడియాలో వైరల్?గా మారింది. కాలు ఆపరేషన్? తర్వాత కర్ర సహాయంతో కాకుండా మ్యానువల్? కారు నడిపి చూడాలని డాక్టర్లు సూచించారు. ఈ క్రమంలో మాజీ సీఎం ఇలా తన పాత కారు ఓమ్నీ కారును నడిపి అందరినీ ఆశ్చర్యపరిచారు.

## వన్ టౌన్ లో రౌడి షిటర్ల హల్ చల్ -ఏకంగా ఠానాలోనే ఇరువురు పరస్పర దాడులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అన్నా చెల్లెళ్ల మధ్య ఆస్తి గొడవ కాస్తా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హల్చల్ చేశారు. గురువారం సాయంత్రం అన్నా చెల్లెళ్ల ఇరువురు మధ్య గొడవ జరిగింది. దీంతో ఇరు వర్గాలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హల్చల్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఒకరిపై ఒకరు నువ్వెంత నువ్వెంత అంటూ పరస్పర దాడులకు పాల్పడ్డారు. బాధితుల కథనం ప్రకారం గత కొన్ని సంవత్సరాల నుంచి ఆస్తి గొడవ కోర్టులో కొనసాగుతుంది. ఇటీవల ఆస్తి తగాదా విషయమై కోర్టులో తీర్పు వచ్చింది. గురువారం సాయంత్రం ఇరువర్గాల్లో ఒకరు ఒకరి ఇంటి వద్దకు వెళ్లి వీడియో తీస్తుండగా ఇరు వర్గాల మధ్య గొడవ తీవ్ర రూపం దాల్చింది. వీరి పంచాయతీ గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చింది. కానీ అక్కడ కూడా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. ఈ మేరకు పోలీసులు కౌంటర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కనబడలేదా నడీరోడ్డు మీద నిలబడ్డ ఈ ప్రహరీ నిర్మాణం



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలానికి చెందిన 10 గ్రామాల రాకపోకలకు ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించిన తారు రోడ్డును ఈసీఎల్ కంపెనీ యాజమాన్యం గత ప్రభుత్వ అండదండలతో 10 గ్రామాలకు చెందిన ప్రజలను ముప్పు తిప్పలు పెట్టి రోడ్డును సైతం ఆక్రమించి నడీరోడ్డుపై ప్రహరీని నిర్మించింది. ఇదంతా చట్ట విరుద్ధంగా జరుగుతుందని తెలిసినప్పటికీ అధికారులు ఎప్పటికైనా సమాధానం చెప్పాల్సిన అవసరం వస్తుందని తెలిసి తమ అధికారాన్ని తము నిర్వర్తించాల్సిన విధులను గత ప్రభుత్వ పాలనకు అప్పగించి తమ నిర్లక్ష్య ధోరణిని వ్యక్తపరిచారు
శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ కాలనీలో కాలువ పోరంబోకు రోడ్డు పోరంబోకులో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించిన అధికారులు. 10 గ్రామాలకు చెందిన రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఈసీఎల్ కంపెనీ యాజమాన్యం నిర్మించిన ఈ అక్రమ కట్టడాన్ని ఎందుకు తొలగించలేకపోతున్నారో ఇందులో అధికారుల పాత్ర ఎంత ఉందో ఏర్పేడు మండలానికి చెందిన ప్రజలు కబుర్లు కబుర్లుగా వివరించుకుంటున్నటువంటి పరిస్థితులు నెలకొన్నాయి
నియోజకవర్గ ప్రజలు చేసిన తప్పును అరికట్టిన నాయకులు అధికారులు ఓ కంపెనీ యాజమాన్యం చేసిన తప్పును ఎందుకు ఖండించడం లేదు అన్న ప్రశ్నను లేవనెత్తారు చిందేపల్లి రోడ్డు వాహన ప్రయాణికులు

## ప్రభుత్వ భూమి కబ్జా గురవుతుందా



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలంలోని బల్వంతపూర్ గ్రామ శివారులో ఓ క్వారీ వద్ద ఉన్న ప్రభుత్వ సర్వే నెంబర్ 300 లో గల ప్రభుత్వ భూమిని కొందరు చదును చేసి భూకబ్జాకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అక్రమార్కులు దాన్ని చదును చేసే పనిలో పడ్డారు. ఎర్త్ మూవర్ తో ప్రభుత్వ భూమిని చదును చేస్తున్నట్లు స్థానిక ఎంపిటిసి సంఘని రవి బుధవారం రోజున తాసిల్దార్ మునీందర్ కు సమాచార అందించిన ఆయన స్పందించలేదని తెలిపారు.

అక్షర విజేత NEWS

విజేత

శుక్రవారం జూన్ 28,2024

## హై అలెర్ట్..అధికారులు పరుగులు.. డయేరియా ఎఫెక్ట్..విజృంభిస్తున్న అతిసార !!

**డి.ఏం.ఎచ్.ఒ,ఫుడ్ కమిషన్, కేవీబీ పురం లో ముమ్మర తనిఖీలు,హెచ్చరికలు**



అక్షర విజేత కేవీబీ పురం
తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కాట్రపల్లి దళితవాడలో డయేరియా సోకి ఒక శిశువు మృత్యువాత పడడం ఇంచుమించు 100 మంది వరకు డయేరియా బారిన పడడంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం. గురువారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దులేటి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ అధికారులు విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు అదేవిధంగా జిల్లా వైద్యాధికారి కూడా విస్తృతంగా పర్యటిస్తున్నారు ఎప్పటికప్పుడు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు కే వి బి పురం మండల కేంద్రంలోని ఆరిజన్ మామిడి జ్యూస్ కంపెనీలో తనిఖీలు ప్రారంభించారు అదేవిధంగా మండల కేంద్రంలో ఫుడ్ కమిషన్ మాంసపు దుకాణాలను తనిఖీ నిర్వహించారు డయేరియా వ్యాప్తి వల్ల ప్రజల ఆరోగ్య నిమిత్తం వారం పాటు మాంసపు దుకాణాలు స్వచ్ఛందంగా ముగించాలని జిల్లా అధికారి మద్దిలేటి ఆదేశించారు అనంతరం షాపులు తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు లైసెన్స్ లేని వారు లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు ఈ తనిఖీల్లో ఆయన వెంట మండల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జగదీష్ సివిల్ సర్జన్ రమేష్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు

## బీరువా పగలగొట్టి నగదు బంగారం చోరీ

అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండల కేంద్రానికి చెందిన కనగర్తి రేణుక (35) 26వ తేదీ బుధవారం సాయంత్రం తల్లిగారింటికి వెళ్లి మరుసటి రోజు గురువారం ఉదయం 6 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి ఉండడంతో పోలీసులకు అందించారు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి 17 తులాల వెండి రెండు గ్రాముల బంగారం 25వేల నగదు ఎత్తుకెళ్లినట్లు రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి, డిండి చౌరస్తా వరకు ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని డి.ఎస్.పి గిరిబాబు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటీ ఎమ్మార్వో సంతోష్ కుమార్, సిఐ నరసింహ, అందరితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం ర్యాలీగా డిండి చౌరస్తా వరకు శ్లోకాలతో నడుచుకుంటూ వెళ్లి, అక్కడ డి ఎస్ పి గిరిబాబు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం ఎంతో దురదృష్టకరమని, ముఖ్యంగా అతి చిన్న వయసులోనే ఇలాంటి మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడటం అనేది దురదృష్టకరమని, దానికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని, తాము కొన్ని స్పెషల్ బృందాలను తయారు చేసి ప్రతి కాలేజీకి, స్కూలుకు వెళ్లి మాదకద్రవ్యాల పైన అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ యొక్క అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్, ఎక్సైజ్ సి ఐ శ్రీనివాస్, ఎస్ ఐ సైదులు, మరియు సిబ్బంది, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, కరుణాకర్, తాళ్ల సురేష్, బైట్ కంప్యూటర్ మొహమ్మద్, పగిడిమర్రి శ్రీనివాస్ ,వంగూరు వెంకటేశ్వర్లు, వెంకటేష్ ,కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, సన్నీ ,సవేర్ ,సాయి, అన్వర్, పీఈటీలు,చంద్రయ్య ,నాగరాజు ,రజిత, రామ్ చందర్, మురళి, రవి, వివిధ పాఠశాలల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## పేదలు సాగు చేసు కుంటున్న భూములకు వెంటనే పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి.

## ముఖ్య అతి థిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి.



అక్షర విజేతబీ మరికల్/ ధన్వాడ
మరికల్:సర్కిల్ మండలం నుంచి జిల్లా కేం ద్రం లో గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆ ధ్వర్యంలో జిల్లాలోని మరికల్, కన్మనూరు, గ్రామాల రైతులు సమక్షంలో భూ సద స్సు కార్యక్రమం ఏర్పాటు చే శారు.ఈ సందర్భంగా వ్యవసా య కార్మిక సంఘం నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి వెం కటరామారెడ్డి,వ్యవసాయ కార్మి క సంఘం కార్యదర్శి గోపాల్,బా లప్ప,ఆంజనేయులు,శివప్ప,రా ష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, మాట్లాడుతూ రైతులకు సంబం ధించి తరతరాలుగా సాగుచేస్తు న్న రైతన్నలకు పట్టాపాస్ పుస్త కాలు వెంటనే ఇవ్వాలని డిమాం డ్ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే పర్ణిక రెడ్డి రైతులను ఉద్దేశిం చి మాట్లాడుతూ....ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు తప్ప కుండా నెరవేరుస్తామని పేదలు సాగు చేసుకుంటున్న భూ బాధితులకు పట్టా పాస్ బుక్ పాస్ పుస్తకాలు రేవంత్ రెడ్డి త చర్చించి పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని, భరోసా కల్పించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు ఆర్ భీమరాజు, బసాయపల్లి మల్లేష్, సుదర్శన్, వెంకటేష్, బొంత రాములు, మోడల్ శ్రీరాములు, లొడ్డ రాములు, బొంబాయి గోపాల్, రవి, పెద్ద ఎంకమ్మ వాళ్ళ రాములు, పెద్ద ఎంకమ్మ వాళ్ళ లక్ష్మమ్మ, చిన్న లక్ష్మి,, నర్సింగమ్మ, మరికల్ భూ సంక్షేమ కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమాలకు అసలు కారకులెవరు..?

**-పాలకవర్గాల ఇష్టారాజ్యం**
**-సిబ్బంది చేతివాటం**
**-తవ్వేకొద్ది వెలుగులోకి కొత్త విషయాలు**

అక్షర విజేత, మాక్లూర్ : దశాబ్దాల చరిత్రలో ఎంతో మంచిపేరు సంపాదించుకున్న మాక్లూర్ సొసైటీ ప్రస్తుతం తీవ్ర అబాసు పాలవుతుంది.అయిదు వేలమందికి పైగా సభ్యులతో జిల్లాలోనే అతి పెద్ద సొసైటీగా మాక్లూర్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది.అయితే పాలకవర్గాలు స్వార్థపూరిత చర్యలు, రాజకీయ అండదండల ప్రమేయంతో అక్రమాల పరంపర రాజ్యమేలుతోంది. అన్నం పెట్టే అన్నదాతకు అండగా ఉండాల్సిన సొసైటీ పాలక వర్గాలు తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇవ్వడం విస్మయానికి గురిచేస్తుంది. ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఎవరికి వారు అవినీతి గొయ్యి తవ్వుకుంటున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.దానికి తోడు ఇటీవల అధికారుల విచారణలో అంతులేని అవినీతి బాగోతం బయటపడడం జిల్లాలో సంచలనంగా మారింది.తాజాగా గతంలో సొసైటీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన అధికారిపై కొందరు డైరెక్టర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కొత్త అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.బంగారు రుణాలు కాజేయడంతోపాటు,సభ్యుల వాటాధానాన్ని కూడా లూటీ చేసినట్లుగా ఆరోపణలున్నాయి.2005 నుంచి కూడా సొసైటీ లో అవినీతి రాజ్యమేలుతోందనే అపవాదు ఉంది.దీంతో ప్రతీ సారి కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు కూడా అదే దారిన వెళ్లడంతో ప్రస్తుతం సొసైటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

విభేదాలే కారణమా..?

పాలక వర్గంలో ఏర్పడిన వర్గాల మధ్య ఏర్పడ్డ విభేదాలే వివాదాలకు దారి తీస్తుంది. ఐదేళ్ల కాలం పాటు జీవన్ రెడ్డి సహారంతో డైరెక్టర్లు అందరూ సమైక్యంగా ఉన్నారనే సంకేతం చూపించారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే కొందరు అసంతృప్తులు అవినీతి జరిగిందని ఫిర్యాదులు చేయడంతో అసలు విషయం బయట పడింది. సిబ్బందిపై జులుం మరో వైపు అక్రమాలకు తాము బాధ్యత కాదంటూ పాలకవర్గం సిబ్బందిపై నెట్టేసే ప్రయత్నం చేస్తుంది. తాజా మాజీ చైర్మన్ ను తప్పించి కొత్త చైర్మన్ నియమించడంతో కార్యదర్శిని తప్పించడం కూడా వివాదంగా మారింద. దీంతో ప్రస్తుతం విషయం కోర్టు వరకు చేరి స్టే తీసుకోచుకునే పరిస్థితికి చేరింది. కొందరు సిబ్బంది కూడా ఎరువుల సొమ్మును కాజేసి పత్తలేకుండా పోవడం వారిపై ఏలాంటి చర్యలు చేపట్టక పోవడం తీవ్ర విమర్శనకు దారితీస్తుంది.

## సునితమ్మ స్వచ్ఛంద సంస్థ అద్వర్యం లో ఉచిత కంటి ఆపరేషన్

**లిఆపరేషన్ చేయించుకున్న వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న జి వి శంకర్ రావు**



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
బుదవారం నాడు సునితమ్మ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కంటి ఆపేరేషన్ చేసుకున్న వారిని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు జి వి శంకర్ రావు పరమార్శించారు. హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ మంచిగా చేశారని, ఆసుపత్రి వారు టిఫిన్, జ్యూస్, భోజనం ఇచ్చి మంచిగా చూసుకున్నారని ఎలాంటి ఇబ్బంది లేదని వారు సంతోషం వ్యక్తం చేశారని శంకర్ రావు తెలిపారు. భవిష్యత్తు లొ కూడా మరిన్ని ఆపరేషన్లు సునితమ్మ సంస్థ ఆధ్వర్యంలో శంకర ఆసుపత్రి సహాకారంతో వైద్యం చేయిస్తామని ఆయన తెలిపారు.

## భీంగల్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన పి.నవీన్



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించిన నాగపురం శ్రీనివాస్ ను బదిలీ చేస్తూ మల్టీ జోన్-1 పోలీసు ఉన్నాతధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఎన్నికలకు ముందు నిర్మల్ నుండి బదిలీ పై భీంగల్ సీఐ గా వచ్చిన శ్రీనివాస్ ను మల్టీజోన్-1 లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారయ్యాయి. దీంతో మల్టీజోన్-1 లో వెయిటింగ్ లో ఉన్న పి.నవీన్ ను భీంగల్ సీఐ గా బదిలీ చేస్తూ జిల్లా ఉన్నత పోలీసు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఉన్నత పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు భీంగల్ నూతన సీఐ గా పి.నవీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ పి.నవీన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంత్రణ, దొంగతనాల నివారణ, ఎలాంటి సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందే విధంగా కృషి చేస్తానని, ప్రజల క్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో గురువారం రోజున సుంకేట్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. సుంకేట్ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా తీగల బోర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ అధ్యక్షులు తీగల బోర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడ్ లు తమను గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన బుర్ర మల్లేష్, దుర్గి నవీన్ గౌడులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, మాజీ గ్రామవృద్ది కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు నూతన అభ్యర్థులను ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు, తెలియజేశారు.

## బాలానగర్ గిర్దవార్ ను సస్పెండ్ చేయడం హేయమైన చర్య

అక్షరవిజేత,తరిగొప్పుల :
మహబూబ్ నగర్ జిల్లాలో బాలానగర్ కు చెందిన గిర్దవార్ ను సస్పెండ్ చేసినందుకు గాను గురువారం తరిగొప్పుల మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ అధికారులు నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలు అందించేటువంటి రెవెన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే బాలానగర్ గిర్దవార్ సస్పెన్షన్ ని ఎత్తి వేసి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ఖాసిం,జూనియర్ అసిస్టెంట్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టులకై 2024-25 విద్యాసంవత్సరానికి గాను విద్యా బోధన చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.పెద్దన్న విలేకరుల సమావేశంలో తెలిపారు. సంబంధిత సభ్యులు పీజీ లో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతే కాకుండా పి.హెచ్.డి, ఎన్.ఈ.టి.ఎస్.ఈ.టి అర్హతలు కలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల ఒకటి తేదిన, సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను పూర్తిస్థాయి వివారాలతో పాటు అందించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టీ. పెద్దన్న ఒకప్రకటనలో కోరారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూన్ 28,2024
హైదరాబాద్

## లారీకి 4 వేలు కొట్టు... ఇసుక ఎత్తుకపో..

**అస్గుల్ ఇసుక క్వారీ లో డబ్బులు వసూళ్లు**

**అక్షర విజేత దినపత్రిక పరిశీలనలో వెలుగుచూసిన బాగోతం**

అక్షర విజేత కామరెడ్డి బ్యూరో

మంజీరా నదిలో ఒక రైతు పేరిట భూమిలో పేరుకుపోయిన ,ఇసుకను తరలించక పోతామని అనుమతులు తీసుకువచ్చి, అక్కడ ఇసుక లేకపోవడంతో మంజీరా నదిలో అక్రమ త్రవ్వకాలు జరుగుతుంటే, సంబంధిత శాఖ అవినీతికి రుచిమరిగి అక్రమ ఇసుక దందా కు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. బుధవారం అక్షర విజేత దినపత్రిక జిల్లా ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం అస్గుల్ ప్రైవేట్ ఇసుక క్వారీ లో జరుగుతున్న అక్రమాలను బయట పెట్టడానికి వెళ్లిన అక్షర విజేత దినపత్రిక కామారెడ్డి బ్యూరో కి, హస్గుల్ ఇసుక క్వారీలో భారీ ఎత్తున అవినీతి బాగోతం వెలుగు చూసింది. ఏకంగా ప్రాజెక్టు ఆఫీసర్ కు లారీకి నాలుగు వేల రూపాయలు చొప్పున డబ్బులు ముట్ట చెబుతుండగా అక్షర విజేత దినపత్రిక ప్రతినిధి తన కెమెరాలో బంధించారు ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ ఒక గది ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క లారీ నుంచి 3000 రూపాయల నుంచి 4 వేల రూపాయల వరకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వే బిల్లులు అవసరం లేదు.. 4000 రూపాయలు చెల్లిస్తే చాలు లారీ నిండా ఇసుక తీసుకుపోవచ్చు అస్గుల్ ఇసుక క్వారీ లో జరుగుతున్న చీకటి వ్యాపారం. వాస్తవానికి మంజీరా నదిలో అస్గుల్ గ్రామానికి చెందిన ఓ రైతు కు చెందిన భూమి లో ఇసుక మేటలు వేసిందని, ఇసుక మెటలు తొలగించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు పొందారు. వాస్తవానికి రైతు పొలంలో ఎక్కడ కూడా ఇసుక మేటలు వేయలేదు, రైతు పేరు చెప్పి మంజీరా నదిలో అధికారుల సాక్షిగా అక్రమ త్రవ్వకాలు జరుగుతున్న దృశ్యాలు అక్షర విజేత దిన పత్రిక కు కంటపడ్డాయి . ఈ క్వారీలో ఒక్క జెసిబి తో మాత్రమే ఇసుక త్రవ్వకాలు పగలుపూటనే జరగాలి అనే నిబంధన ఉంది, కానీ ఈ ఇసుక క్వారికి ఓ ప్రజా ప్రతినిధి హస్తం ఉండడం వల్ల పగలు, రాత్రి అనే తేడా లేకుండా మూడు జెసిబిలను పెట్టి ఇసుక త్రవ్వకాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. అక్కడ తిష్ట వేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ మాత్రం ,వే బిల్లులు లేకుండా ఒక్కొక్క లారీ నుంచి 4000 రూపాయలు చొప్పున డబ్బులు దండుకుంటూ ,ఇసుక తరలించడానికి ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. వాస్తవానికి రోజుకు 20 లారీలకు వే బిల్లులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం 200 నుంచి 300 లారీల పైగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సాక్షిగా తరలిపోతున్నాయి ఇసుక. ప్రాజెక్ట్ ఆఫీసర్ మాత్రం ఒక్కొక్క లారీ నుంచి 4 వేల రూపాయలు వసూలు చేస్తున్న దృశ్యాలు అక్షర విజేత దినపత్రిక చిత్రీకరించింది. ఈ అస్గుల్ ఇసుక క్వారీలో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఒక్కొక్క లారీ నుంచి 4000 రూపాయలు చొప్పున దండుకుంటుండగా, మరొకవైపు ప్రవేటు రైతు పొలంలో కాకుండా మంజీరా నదిలో అక్రమ ఇసుక త్రవ్వకాలు బహిరంగంగా జరుగుతున్నాయి. ఎందుకంటే ఈ ఇసుక క్వారికి ఓ ప్రజా ప్రతినిధి భాగస్వామ్యం ఉంది. అందుకే సంబంధిత శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీవో శాఖ అధికారులు, వారు ఇచ్చే పచ్చ నోట్లకు జెండా ఊపి అక్రమ ఇసుక రవణకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నట్లు తేలింది. అధికారం మాది.. మమ్మల్ని ఎవరేం చేస్తారు? అనుకొని హస్గుల్ ఇసుక క్వారీ లో అవినీతి బాగోతం విచ్చలవిడిగా కొనసాగుతుంది. ఇంకొక వైపు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేటు రైతు పొలంలో కాకుండా మంజీరా నదిలో బహిరంగంగా ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఇది అక్షర విజేత దినపత్రిక జిల్లాప్రతినిధి జరిపిన పరిశీలనలో వెలుగు చూసిన చీకటి దందా.

## పాఠ్యపుస్తకాలు దొంగలించి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్**



అక్షర విజేత:అచ్చంపేట

అచ్చంపేట పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం రికార్డుఅసిస్టెంట్ వెంకటయ్య బాలస్వామి లకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లాకు సంబంధించి ఆశ్రమ పాఠశాలలో ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలను అందులో పనిచేసే వర్కర్లు దొంగతనంగా తీసుకుపోయి పాత సామానుకు అమ్ముకున్నారని వారన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలు అందించాలని పంపితే జిల్లా డిటీడీయో అదే విధంగా జిల్లా ఉన్నత అధికారులు పట్టించుకోకుపోవడం వలన వర్కర్లు వాళ్ళు ఇష్టానుసారంగా అమ్ముకున్నారని వారన్నారు జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకుండా లక్షల రూపాయలు జీతాలు తిని నిమ్మకు నీరెట్టినట్టుగా అధికారుల పరిరక్షణ లోప లోపంగానే వాళ్లు ఎప్పటినుంచో ఇలా అమ్ముకుంటున్నారు కాబట్టే ఎవరి భయం లేకుండా పాలు పాఠ్యపుస్తకాలు అమ్ముకున్నారని వారన్నారు సమగ్ర విచారణ చేసి జిల్లా డిటీడీఏ పై సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ సునీల్ ఆంజనేయులు అభిరాం తదితరులు పాల్గొన్నారు

# భూ వివాదంలో రైతు దారుణ హత్య

**మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఘటన.**

**గత ఐదు సంవత్సరాలుగా ఇరు కుటుంబాలకు భూతగాదా ఉంది.**

**త్వరలోనే హత్య కేసు చేదిస్తాం.తూప్రాన్ డీఎస్పి వెంకటరెడ్డి.**









అక్షర విజేత.రామయంపేట

చిన్నపాటి భూతగాదాలు దారుణ హత్యకు దారితీసింది. కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓ రైతును అతి దారుణంగా తలపై బండరా ఎత్తివేసి దారుణ హత్య చేశారు. పోలీసులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రాగుల అశోక్ ప్రతిరోజు వలె తన వ్యవసాయ పొలం వద్దకు గురువారం ఉదయం వెళ్ళాడు. పక్కనే కాపు కాసిన చేపూరి రమేష్ వారి కుటుంబం అందరూ కలిసి రాగుల అశోక్ ను పట్టుకొని కోళ్ల ఫారం వద్ద కట్టెలతో రాళ్లతో కొట్టి అతి దారుణంగా హత్య చేయడం జరిగిందని వారు తెలిపారు. కోళ్ల ఫారం లో నుండి వ్యవసాయ పొలం నుండి కింది మడిలోకి గుంజుకొచ్చి ఒడ్డు పక్కనే నుకేసి అక్కడే ఉన్న ఓ పెద్ద బండరాయితో అతికిరాతికంగా యువరైతు రాగుల అశోకుని దారుణంగా హత్య చేసి పారిపోయినట్లు తెలిపారు. కోళ్లకు దానవేస్తుండగా వెనక నుండి వచ్చిన నలుగురు పట్టుకొని దారుణ హత్య చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, అక్కడికి చేరుకొని కన్నీరు ఉన్నరయ్యారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్ఎల్ లు రంజిత్, శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని కోపంతో ఉన్న కుటుంబ సభ్యులను ప్రజలను సముదాయించారు. మృతుడు రాగుల అశోక్-నాగలక్ష్మి లకు కుమారుడు రవితేజ, కూతురు ఉన్నారు. అశోక్ ను హత్య చేసి వెంటనే చేపూరి రమేష్, అతని భార్య వెంకటలక్ష్మి, కుమారులు భరత్, విక్రమ్ లు వెంటనే రామాయంపేట పోలీస్ స్టేషన్ కు రక్తపు బట్టలతోనే వచ్చి భూ తగాదాలు గొడవపడ్డామని పోలీసులకు తెలుపగా పోలీసులు అనుమానంతో నిజంగా చెప్పాలని అనగా భూమిలోనే కొట్టుకున్నామని తెలిపారు. కానీ అశోక్ చనిపోయి ఉంటాడని వారు తెలపడంతో పోలీసులు ఉటావుటేనా లక్ష్మాపూర్ గ్రామానికి చేరుకొని పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడ అశోక్ తలపై పెద్ద బండరాయి ఎత్తేసి చంపినట్లు పోలీసులు చూశారు. వారితోపాటు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు చూశారు. ఈ మేరకు ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో వారిని సంపాదించి అక్కడ విచారణ విచారణ జరిపించి సాక్షాలు, తీసుకొని మృతదేహాన్ని ట్రాక్టర్లు రామాయంపేట ప్రభుత్వ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోస్టార్టం అనంతరం అశోక మృతదేయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాధితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి విలేకరులతో తెలిపారు. అశోకుని 9 గంటల సమయంలో అతి దారుణంగా హత్య చేసి ఉంటారని విలేకరులతో తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు. కేసు విచారణ బయట పెడతామని తీరుస్తామని ఆయన తెలిపారు.

## 15 సంవత్సరాల తర్వాత ఖమ్మంలో సీపీఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు.

## - ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా సమితి

అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశాలు శుక్రవారం ఖమ్మంలో ప్రారంభం కానున్నాయి.15 ఏళ్ల తర్వాత జరుగుతున్న సమావేశాలకు ఖమ్మం జిల్లా సమితి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. 2009 నవంబరు 8, 9, 10 తేదీల్లో చివరి రాష్ట్ర స్థాయి సమితి సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత మరల రాష్ట్ర సమితి సమావేశాలకు ఖమ్మం వేదిక కానుంది. 28 ఉదయం 10 గంటలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం స్థానిక గిరి ప్రసాద్ భవన్లో ప్రారంభం కానుంది. కార్యదర్శి వర్గ సమావేశ అనంతరం కార్యవర్గ సమావేశం జరుగుతుంది. 29, 30 తేదీలలో రాష్ట్ర సమితి సమావేశాలు ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కానున్నారు. సమావేశానికి సంబంధించి జిల్లా కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. నాయకులకు స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చే రాష్ట్ర సమితి సభ్యులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశాల్లో రూపొందించనున్నారు.ముఖ్యంగా పార్టీ విస్తరణ ప్రచార ఆందోళనల పై దృష్టి సారించనున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అతిపెద్ద ఆదాయ వనరుగా తలమానికంగా ఉన్న సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనతో బొగ్గు బ్లాకుల వేలం పాటను సిపిఐ పూర్తిగా నిరసిస్తుంది. జూన్ ఐదు నుంచి చేపట్టనున్న ఆందోళనలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడంతో పాటు ఆందోళనకు ఒక ప్రణాళికను ఈ సమావేశంలో నిర్ణయించనున్నారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద చర్యలు బిజెపి వైఖరి ని చర్చించి ప్రజా చైతన్యం కోసం కార్యక్రమాలను రూపొందించే అవకాశం ఉంది. అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను -




అధిగమించేందుకు ప్రతి సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే మార్గంలో అనుసరించాల్సిన వ్యూహాలను ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. పార్టీ నిర్మాణం, విస్తృతి పైన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. మారిన కాల మాన ఆర్థిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నిర్మాణాన్ని రూపు దిద్దేందుకు విస్తృత స్థాయిలో చర్చ జరిగే అవకాశం ఉంది.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరుల నేతృత్వంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. సమావేశాలు జరిగే సిపిఐ కార్యాలయం, ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఎర్ర జెండాలు, తోరణాలతో అలంకరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందికి 6,500 రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా,11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 6,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా,11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 6,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు..

విజేత
శుక్రవారం జూన్ 28,2024
హైదరాబాద్



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# అక్రమాలకు అసలు కారకులెవరు..?

## -పాలకవర్గాల ఇష్టారాజ్యం
## -సిబ్బంది చేతివాటం
## -తవ్వేకొద్ది వెలుగులోకి కొత్త విషయాలు

అక్షర విజేత, మాక్లూర్ : దశాబ్దాల చరిత్రలో ఎంతో మంచిపేరు సంపాదించుకున్న మాక్లూర్ సొసైటీ ప్రస్తుతం తీవ్ర అబాసు పాలవుతుంది.అయిదు వేలమందికి పైగా సభ్యులతో జిల్లాలోనే అతి పెద్ద సొసైటీగా మాక్లూర్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది.అయితే పాలకవర్గాలు స్వార్థపూరిత చర్యలు, రాజకీయ అండదండల ప్రమేయంతో అక్రమాల పరంపర రాజ్యమేలుతోంది. అన్నం పెట్టే అన్నదాతకు అండగా ఉండాల్సిన సొసైటీ పాలక వర్గాలు తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యతను ఇవ్వడం విస్మయానికి గురిచేస్తుంది. ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఎవరికి వారు అవినీతి గొయ్యి తవ్వుకుంటున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.దానికి తోడు ఇటీవల అధికారుల విచారణలో అంతులేని అవినీతి బాగోతం బయటపడడం జిల్లాలో సంచలనంగా మారింది.తాజాగా గతంలో సొసైటీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన అధికారిపై కొందరు డైరెక్టర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో కొత్త అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.బంగారు రుణాలు కాజేయడంతోపాటు,సభ్యుల వాటాధానాన్ని కూడా లూటీ చేసినట్లుగా ఆరోపణలున్నాయి.2005 నుంచి కూడా సొసైటీ లో అవినీతి రాజ్యమేలుతోందనే అపవాదు ఉంది.దీంతో ప్రతీ సారి కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు కూడా అదే దారిన వెళ్లడంతో ప్రస్తుతం సొసైటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

విభేదాలే కారణమా..?

పాలక వర్గంలో ఏర్పడిన వర్గాల మధ్య ఏర్పడ్డ విభేదాలే వివాదాలకు దారి తీస్తుంది. ఐదేళ్ల కాలం పాటు జీవన్ రెడ్డి సహారంతో డైరెక్టర్లు అందరూ సమైక్యంగా ఉన్నారనే సంకేతం చూపించారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే కొందరు అసంతృప్తులు అవినీతి జరిగిందని ఫిర్యాదులు చేయడంతో అసలు విషయం బయట పడింది. సిబ్బందిపై జులుం మరో వైపు అక్రమాలకు తామ బాధ్యత కాదంటూ పాలకవర్గం సిబ్బందిపై నెట్టేసే ప్రయత్నం చేస్తుంది.

పాలక వర్గంలో ఏర్పడిన వర్గాల మధ్య ఏర్పడ్డ విభేదాలే వివాదాలకు దారి తీస్తుంది. ఐదేళ్ల కాలం పాటు జీవన్ రెడ్డి సహారంతో డైరెక్టర్లు అందరూ సమైక్యంగా ఉన్నారనే సంకేతం చూపించారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే కొందరు అసంతృప్తులు అవినీతి జరిగిందని ఫిర్యాదులు చేయడంతో అసలు విషయం బయట పడింది. సిబ్బందిపై జులుం మరో వైపు అక్రమాలకు తామ బాధ్యత కాదంటూ పాలకవర్గం సిబ్బందిపై నెట్టేసే ప్రయత్నం చేస్తుంది.

తాజా మాజీ చైర్మన్ ను తప్పించి కొత్త చైర్మన్ నియమించడంతో కార్యదర్శిని తప్పించడం కూడా వివాదంగా మారింద. దీంతో ప్రస్తుతం విషయం కోర్టు వరకు చేరి స్టే తీసుకోచుకునే పరిస్థితికి చేరింది. కొందరు సిబ్బంది కూడా ఎరువుల సొమ్మను కాజేసి పత్తలేకుండా పోవడం వారిపై ఏలాంటి చర్యలు చేపట్టక పోవడం తీవ్ర విమర్శనకు దారితీస్తంది.

# జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయండి అని కేంద్రమంత్రి గడ్కారీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## కేంద్ర మంత్రి గడ్కారీ దృష్టికి తీసుకెళ్ళిన ఇతర అంశాలు

అక్షర విజేత గద్వాల్ 27/
మూడు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారులు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్వనపర్తి నుంచి మంత్రాలయము ఎర్రవల్లి చౌరస్తా నుంచి రాయచూర్ రహదారులపై ప్రతిపాదనలు పంపినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి బండ్ల చంద్రశేఖర్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారుజోగులాంబ గద్వాల జిల్లా:జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయండి అని జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి గడ్కారీ కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు లు కలిసి జాతీయ రహదారులకు నిధులు మంజూరు చేయాలని కోరిన విషయం విధితమే. అయితే ఇదే సందర్భంలో మూడు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారులు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మీదుగా వెళ్లే జాతీయ రహదారులకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరిన సందర్భంలో వనపర్తి నుంచి మంత్రాలయం, ఎర్రవల్లి నుంచి రాయిచూర్ ఈ రెండు రోడ్ల నుంచి మనకు మూడు రాష్ట్రాలు అనుసంధానం అవుతుందని ఈ రోడ్లన్నీ నేషనల్ హైవే లు గా (4 లైన్సరహదారులకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరిన సందర్భంలో వనపర్తి నుంచి మంత్రాలయం, ఎర్రవల్లి నుంచి రాయిచూర్ ఈ రెండు రోడ్ల నుంచి మనకు మూడు రాష్ట్రాలు అనుసంధానం అవుతుందని ఈ రోడ్లన్నీ నేషనల్ హైవే లు గా (4 లైన్స

# రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు విరమించుకోవాలి

## విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :
ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా... వ్యవసాయేతర భూముల విలువలు పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు పడతాయని పేర్కొన్నారు. అలాగే భేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు 6 గ్యారెంటీలు అమలు కాకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మంలోసుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నున్నా మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల ధరలు పెంచాలి కానీ వ్యవసాయేతర భూములు, స్థలాల ధరలను పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందని అన్నారు. బ్యాంకు లోన్లు చెల్లించే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ ఎలాంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలని, అదేవిధంగా ఎన్నికల ముందు కౌలు రైతులకు, రైతులకు 15 వేల రూ.లు రైతు భరోసా పథకం ఇస్తామని చెప్పి అవి గత ప్రభుత్వం తరహాలోనే సీజన్కు రూ.5000 చొప్పున ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీజన్కు రూ.లు 7500, కౌలు రైతులకు రూ.లు 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, రైతులకు పెట్టుబడి చాలా అవసరమని, కౌలు రైతులకు, రైతులకు కొత్త రుణాలు అందజేయాలని అలా అందచేయకపోతే, రైతులు ప్రైవేటు అప్పులకు వెళ్ళి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం మారి 7 నెలలు కావస్తున్నా, పేదలకు, వృద్ధులకు ఆసరా పింఛను ఇవ్వలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారు చెప్పినట్లుగా ఆసరా పెన్షన్లు అందిస్తున్నారని, తెలంగాణలో కూడా ఆసరా పెన్షన్లు రూ.లు 4000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప, మిగతావి ఏవీ సక్రమంగా అమలు చేయలేదని, గృహజ్యోతి 200 యూనిట్లు లోపు అని చెప్పినప్పటికీ అందరికీ అమలు కావడం లేదని, రూ.లు 500 కే




గ్యాస్ అని చెప్పినప్పటికీ, అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, మహాలక్ష్మి పథకంలో 18 సం.లు నిండిన ప్రతి పేద వారికి రూ.2,500 ఇస్తామని అది కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు ఇస్తామని చెప్పినప్పటికీ అమలుకు నోచుకోలేదని, రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళ స్థలాలు వున్న వారికి 5 లక్షల రూ.లు స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పి అమలుకు నోచుకోలేదని, 2007 నుంచి సిపిఎం పార్టీ ఇళ్ళ స్థలాలపై ఎన్నో పోరాటాలు చేసిందని, ఇప్పటికీ ఇళ్ళ స్థలాల పోరాటాల కోర్టు కేసులున్నాయని, ప్రభుత్వ స్థలాలున్నప్పటికీ, అధికారులు వారికి ఇవ్వడం లేదని, ఇళ్ళ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు గత ప్రభుత్వం కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వమైనా ఆగస్ట్ లోపు రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి అందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీలు అమలు చేయకపోతే సెప్టెంబర్లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం







అక్షరవిజేత,మహేశ్వరం
మహేశ్వరం మండల్ తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్యాబ్ సిటీ ఆవరణలో జిల్లా పోలీసు శాఖ , ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెడికల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన వాక్ తాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ "మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్నొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో కూడా రాచకొండ కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ముందుగా కలెక్టర్ శశాంక, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి వాక్ తాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థునిలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, కందుకూర్ ఆర్డీఓ సూరజ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి నరేందర్ గౌడ్ సంబంధిత అధికారులు, పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పైలెట్ నేనావత్ అరవింద్ చౌహన్ కు ఘనంగా సన్మానం

అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ లోని సెంటిమెరిస్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండ మండలంలోని గన్య నాయక్ తండ,గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ కుమార్ - బుజ్జి పుణ్య దంపతుల కుమారుడు నేనావత్ అరవింద్ చౌహన్ పైలెట్ ఉద్యోగం పొందినందున సెంటిమెరిస్ హై స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ నక్షత్ర ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన పైలెట్ ఉద్యోగం పొందిన నేనావత్ అరవింద్ చౌహన్ ను శాలువాతో సత్కరించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ నక్షత్ర ను కూడా శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో నివసించే అరవింద్ తల్లిదండ్రులు దేవరకొండ లో గల సెంటి మేరీ స్కూల్లో తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షపరంగా భవిష్యత్తు స్థలాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తున్నందుకు సెంటిమెరిస్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలను అభినందించారు. భవిష్యత్తులో ఈ స్కూల్లో పిల్లలు దేశానికి ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని కోరారు.అరవిందు చౌహన్




ఉద్యోగ బాధ్యతతో పాటు సమాజానికి సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ల కృష్ణచారి,ముసిని సత్యం, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మాచారి, కొర్ర కిషన్ నాయక్ మరియు వనం బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు